# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక





సంపుటి :12 సంచిక :358 సోమవారం 31-8-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/




## మహిళలే 'సెల్' రాణులు!

- సెల్‌ఫోన్ వినియోగంలోనే కాదు.. నిర్లక్ష్యంలోనూ వారే టాప్
- సోషల్ మీడియా వాడకంలో 79 శాతం వాటా అతివలదే
- తెలంగాణలోనూ భారీగా ఇంటర్నెట్ వాడకం
- వన్ అసిస్ట్, హాన్సా రీసెర్చ్ సర్వేలో వెల్లడి

హైదరాబాద్,
మొబైల్ వినియోగంలోనే కాదు... వాటివల్ల ప్రమాదాల్లో పడుతున్నారు... ఫోన్‌ను అజాగ్రత్తగా పడేస్తున్న ఘటనల్లోనూ మహిళలే ముందువరుసలో ఉన్నారు. వన్ అసిస్ట్, హాన్సా రీసెర్చ్ సంయుక్తంగా జరిపిన ఒక అధ్యయనంలో మొబైల్ సేఫ్టీ, వినియోగానికి సంబంధించి కీలక విషయాలు వెల్లడయ్యాయి. రాష్ట్రంలో, దేశంలో 82 శాతం మంది జీవనం ఒక్కసారైనా తమ స్మార్ట్‌ఫోన్‌ను చేజార్చి కింద పడేసినట్లు, 72 శాతం మంది ఫోన్ డ్యామేజ్‌ను ఎదుర్కొన్నట్లు వెల్లడైంది. సోషల్ మీడియా వినియోగం మహిళల్లో 79 శాతం ఉండగా, పురుషుల్లో 69 శాతంగా ఉంది. సెల్‌ఫోన్‌ను ప్రమాదవశాత్తు కింద పడేసిన వారిలో మహిళలు 94 శాతం, పురుషులు 80 శాతంగా ఉన్నారు. డ్యామేజ్

-మిగతా 2 లో

## కేబినెట్ ప్రక్షాళన

# షురూ


### సురేఖ సహా ముగ్గురిపై వేటు?

- ముగ్గురు కొత్తవారికి మంత్రి పదవులు
- విజయశాంతి పేరు పరిశీలనలో..
- మహేశ్‌గౌడ్‌కు కేబినెట్‌లో చోటు?
- పీసీసీ పగ్గాలు బీసీ మంత్రికి?
- స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు మంత్రి పదవి?
- కొత్త స్పీకర్‌గా ఎస్సీ నేతకు అవకాశం
- సెప్టెంబరు 3న ఢిల్లీలో కీలక భేటీ
- అధిష్ఠానంతో చర్చల తర్వాత తుది నిర్ణయం
- వినాయక చవితికి ముందే ప్రక్షాళన?

హైదరాబాద్ :
తెలంగాణ కేబినెట్ ప్రక్షాళనకు రంగం సిద్ధమైంది. కొండా సురేఖ వివాదం వేళ పూర్తి స్థాయిలో మంత్రివర్గంలో మార్పుల దిశగా కసరత్తు జరుగుతోంది. ఇందుకు ముహూర్తం ఖరారైంది. అదే సమయంలో పీసీసీ చీఫ్, స్పీకర్ సైతం మారుతారని పార్టీ నేతల సమాచారం. ఈ ఇద్దరినీ రేవంత్ మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావిస్తున్నారు. అదే విధంగా సురేఖతో పాటుగా మరో ఇద్దరు మంత్రుల పై వేటు పడనుందని తెలుస్తోంది. కొత్తగా మంత్రులు అయ్యే వారి పైనా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. తెలంగాణ మంత్రివర్గంలో మార్పులు జరగనున్నాయి. సెప్టెంబరు 3న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్కుమార్ గౌడ్ను ఢిల్లీకి రావాల్సిందిగా అధిష్ఠానం సూచించింది.

-మిగతా 2 లో





02

## హిమాలయాల్లో 'మంచు' ముప్పు

- భారత్‌లోనూ హైరిస్క్ సరస్సులు.. బద్దలైతే జలప్రళయమే!
- హిమాలయాల్లో 7,500 హిమానీనద సరస్సులు
- భారత్‌లో 195 సరస్సులు అత్యంత ప్రమాదకరంగా గుర్తింపు
- సిక్కింలోనే 25 హైరిస్క్ సరస్సులు.. గంగా పరివాహక ప్రాంతంలో 4,700 సరస్సులు



02

## ముస్లిం దేశాలు ఏకతాటిపైకి రావాలి

- అసలైన శత్రువుకు వ్యతిరేకంగా ఏకమవుదాం
- ముస్లిం దేశాలకు ఖమేనీ పిలుపు
- విభేదాలు శత్రువులకు లాభమన్న ఖమేనీ
- ప్రవక్త జయంతి సందర్భంగా ఐక్యతా సందేశం
- ఇస్లాం శక్తి సంఘీభావంలోనే ఉందని వ్యాఖ్య
- గల్ఫ్ దేశాల ఐక్యతపై ఖమేనీ దృష్టి
- అసలైన శత్రువుపై పోరుకు పిలుపు

## నేపాల్ వరదల్లో 760 దాటిన మృతుల సంఖ్య

- 2,500 మందికిపైగా గల్లంతు.. కొనసాగుతున్న గాలింపు చర్యలు
- గుర్తు తెలియని మృతదేహాలు అక్కడే ఖననం
- డీఎన్‌ఏ నమూనాలు సేకరించి 1.5 మీటర్ల లోతులో ఖననం
- భవిష్యత్ గుర్తింపుకోసం సమాధుల వద్ద సైన్‌బోర్డులు
- మృతదేహాల భద్రపరిచేందుకు ఇళ్లనే కూలింగ్ సెంటర్లుగా మార్పు
- పెరుగుతున్న నదుల నీటిమట్టంతో సహాయక చర్యలకు ఆటంకం
- భారీ ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతదేహాల కోసం కొనసాగుతున్న అన్వేషణ

02

నేపాల్‌ను ముంచెత్తిన వరదలు అపూర్వ విషాదాన్ని మిగిల్చాయి. మృతుల సంఖ్య 760 దాటగా, 2,500 మందికిపైగా ఇంకా గల్లంతయ్యారు. గుర్తు తెలియని మృతదేహాలను భద్రపరచేందుకు సరైన సదుపాయాలు లేకపోవడంతో ప్రత్యేక విధానంలో డీఎన్‌ఏ నమూనాలు సేకరించి అక్కడికక్కడే ఖననం చేస్తున్నారు. భవిష్యత్తులో గుర్తింపు కోసం సమాధుల వద్ద సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెరుగుతున్న నదుల నీటిమట్టం, కొనసాగుతున్న వర్షాలు సహాయక చర్యలకు తీవ్ర ఆటంకంగా మారుతున్నాయి.





02


## సెప్టెంబరు 5న ఢిల్లీకి సీజేపీ మార్చ్

- మూడు డిమాండ్లు ఇంకా పెండింగ్‌లోనే
- విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి
- ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరించుకోవాలని డిమాండ్

## కాంగ్రెస్ పాలనలో అప్పుల ఊబిలోకి

# తెలంగాణ

### కమిషన్ల కోసమే పాలన.. కేంద్ర నిధులతోనే అభివృద్ధి




రూ.13 లక్షల కోట్ల అప్పుల్లోకి రాష్ట్రం

- కాంగ్రెస్ పాలనపై కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- అభివృద్ధి పనుల్లో కమిషన్ల దందా: కిషన్‌రెడ్డి
- కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు
- వికారాబాద్ రైల్వే స్టేషన్‌కు రూ.27 కోట్లు
- ఏడాది చివరికల్లా ఆధునికీకరణ పనులు పూర్తి
- 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు
- కవచ్ సాంకేతికతతో రైలు ప్రమాదాలకు అడ్డుకట్ట
- రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలి
- పది ఎకరాల్లో ఒక ఎకరం ప్రకృతి సాగు చేయాలి
- రసాయన ఎరువుల వాడకానికి ఫుల్‌స్టాప్ పెట్టాలి
- వికారాబాద్, తాండూరులో పర్యటించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి/తాండూరు,
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీ, దగా పాలన సాగిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. సీఎంతో పాటు పలువురు మంత్రులు అభివృద్ధి పనుల్లో కమిషన్లకే మొగ్గు చూపుతున్నారని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని గత, ప్రస్తుత ప్రభుత్వాలు రూ.13 లక్షల కోట్లతో అప్పుల్లోకి నెట్టాయని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండూ దొంగేనని విమర్శించారు. అదే సమయంలో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని, పది ఎకరాల్లో కనీసం ఒక ఎకరం ప్రకృతి సాగుకు కేటాయించాలని పిలుపునిచ్చారు.


-మిగతా 2 లో



02

## దేశంలో ముస్లింలు ఉండొద్దనే వారు హిందువే కాదు

- జీవనశైలి వేరైనా.. అందర్నీ కలిపేది ఏకత్వమే
- విశ్వాసాన్ని నిలబెట్టే మూలసూత్రం ధర్మం
- సత్యాన్వేషణ ద్వారా మోక్షం మానవజన్మ లక్ష్యం
- కర్మభూమి పట్ల విధేయతను కలిగి ఉండాలి
- యూనివర్స్ వన్ నెస్ సెలబ్రేషన్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సందేశం



02

## మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత గౌరవ

- ద్వైపాక్షిక బంధాల బలోపేతానికి గుర్తింపు
- ఇరు దేశాల స్నేహానికి పురస్కారం అంకితం
- తాష్కెంట్‌లో అధ్యక్షుడు షవ్‌కట్ చేతుల మీదుగా ప్రదానం
- వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణపై చర్చలు
- రక్షణ, ఇంధన రంగాల్లో సహకారానికి ప్రాధాన్యం



## ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా ప్రజా ప్రభుత్వం

- రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా
- విద్య, వైద్యం, రహదారి, నీటిపారుదల రంగాల అభివృద్ధికి భారీగా నిధులు
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- చింతకాని, బోనకల్ మండలాల్లో రూ. 131.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,
దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలంలోని కొడుమూరు ఎస్సీ కాలనీలో రూ. 66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి,

-మిగతా 2 లో

# మహిళలే 'సెల్'రాణులు!

మొదటి తరువాయి

ఎదుర్కొన్నవారిలోనూ మహిళలు 79 శాతం, పురుషులు 71 శాతంగా నమోదు అయినట్లు నివేదికలో వెల్లడైంది. ఈ నివేదిక ప్రకారం 26 నుండి 30 సంవత్సరాల వయసు వారు స్మార్ట్ ఫోన్లపై ఎక్కువగా ఆధారపడుతున్న వర్గంగా నిలిచారు. కమ్యూనికేషన్, డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్, వినోదం వంటి కార్యకలాపాలకు యువత మొబైల్‌ను విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తేలింది.

సేఫ్టీలో నిర్లక్ష్యం

సెల్‌ఫోన్ సేఫ్టీ విషయంలో మాత్రం చాలా మంది నిర్లక్ష్యంగానే ఉంటున్నారు. ఇవే కాదు ఈ రీసెర్చ్ ద్వారా మరికొన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. మొబైల్ రక్షణ విషయంలో ప్రస్తుతం 6 నుంచి 8 శాతం మందికి మాత్రమే యాక్టివ్ ప్రొటెక్షన్ ప్లాన్ ఉన్నట్లు నివేదిక ద్వారా వెల్లడైంది. చాలామందికి స్మార్ట్‌ఫోన్ కింద పడిందంటే గుండె ఆగినంత పనవుతోంది. పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ ఆందోళన మరింత ఎక్కువగా ఉంది. మొబైల్ పడినప్పుడు 43 శాతం మంది మహిళలు ఆందోళన చెందుతుండగా, ఇది పురుషుల్లో 33 శాతంగా నివేదిక పేర్కొంది.

ఫోన్ తడిస్తే బియ్యంలో పెడుతున్నారు...!

చాలామంది అనుకోకుండా ఫోన్ నీటిలో తడిసి పోతే వెంటనే సర్వీస్ సెంటర్కు తీసుకెళ్లడం కంటే సొంత చిట్కాలనే ఆశ్రయిస్తున్నారు. అందులో భాగంగానే ఎక్కువ మంది నీటిలో పడిన మొబైల్ను బాగు చేయాలనే ఉద్దేశంతో 29 శాతం మంది ఫోన్ వాటర్‌లోపడితే బియ్యంలో పెట్టినట్లు ఈ అధ్యయనంలో వెల్లడైంది. మిగిలిన ఫోన్ మరింత విడిపోకుండా ఉండేందుకు 20 నుండి 32 శాతం మంది టేప్ లేదార్లతో రు వేయడం వంటి ఇతర తాత్కాలిక పద్ధతులను ఉపయోగిస్తున్నారని నివేదిక పేర్కొంది. పాత ఫోన్లను ఎక్కువ రోజులు వాడడం, ఫోన్ మార్చుకోవడం, సెకండ్ హ్యాండ్ పరికరాలు కొనుగోలు చేయడం పెరుగుతోంది. 70 శాతం మంది కొత్త ఫోన్ల కంటే సెకండ్ హ్యాండ్ పరికరాలకే ప్రొటెక్షన్ ప్లాన్లు మరింత అవసరమని భావిస్తున్నారు. వారంటీ లేదా ప్రొటెక్షన్ ప్లాన్ ఉండే సెకండ్ హ్యాండ్ ఫోన్ కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలిస్తామని 30 శాతం మంది చెప్పినట్లు అధ్యయనంలో వెల్లడైంది. మెట్రో నగరాల్లో సెకండ్ హ్యాండ్ స్మార్ట్‌ఫోన్లు కొనుగోలు చేసిన వారు 30 శాతం కాగా, నాన్-మెట్రో నగరాల్లో ఈ సంఖ్య 54 శాతానికి చేరిందని ది గ్రేట్ ఇండియన్ స్మార్ట్‌ఫోన్ ప్రొటెక్షన్ క్రిసిస్ నివేదిక పేర్కొంది.

# తెలంగాణ కేబినెట్ ప్రక్షాళన షురూ

మొదటి తరువాయి


మూడో తేదీన జరగనున్న చర్చల్లో కొండా సురేఖ వ్యవహారంతోపాటు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కూడా కీలక నిర్ణయాల దిశగా కసరత్తు చేయనున్నారు. కొండా సురేఖ వివాదానికి సంబంధించి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇప్పటికే ఏఐసీసీకి చేరింది. దీంతో, ఢిల్లీ పర్యటన తరువాత మంత్రివర్గం ప్రక్షాళన ఉండటం ఖాయంగా కనిపిస్తోంది. సురేఖ తో గతంలో వివాదాస్పదంగా వ్యవహరించి.. సీఎం ఆగ్రహానికి గురైన మంత్రితో పాటుగా.. మరో మంత్రిపైనా వేటు ఖాయమని చెబుతున్నారు. వారి స్థానంలో ముగ్గురు కొత్తగా కేబినెట్ లో ఛాన్స్ దక్కనుంది. సురేఖ స్థానంలో ఎమ్మెల్సీ విజయ శాంతి పేరు ఖాయమైనట్లు సమాచారం.

ఢిల్లీకి సీఎం.. కీలక మార్పులు

కాగా, సీఎం రేవంత్ కేబినెట్ లోకి విప్ అది శ్రీనివాస్ కు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. మహిళతో భర్తీ చేయాలంటే కేకే కుమార్తె విజయ లక్ష్మి పేరు వైపు మొగ్గు చూపుతున్నట్లుగా పార్టీలో ప్రచారం సాగుతోంది. అదే విధంగా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ను కేబినెట్ లోకి తీసుకొని.. ప్రస్తుత కేబినెట్ లో బీసీ మంత్రికి టీపీసీసీ పగ్గాలు ఇవ్వాలని భావిస్తున్నారు. అదే విధంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ ను సైతం కేబినెట్ లోకి తీసుకుంటారని.. ఆయన స్థానంలో ఉమ్మడి కరీంనగర్ ఎస్సీ వర్గానికి చెందిన మంత్రిని స్పీకర్ గా చేస్తారని ప్రచారం సాగుతోంది. గ్రేటర్ ఎన్నికల వేళ హైదరాబాద్ పరిధిలోని నేతకు అవకాశం ఇవ్వాలనే చర్చ జరుగుతోంది. దీంతో.. ఢిల్లీ భేటీలో ఈ మొత్తం సమీకరణాల పైనా చర్చించి.. తుది రూపు ఇవ్వనున్నారు. అయితే.. కేబినెట్ ప్రక్షాళన మాత్రం వినాయక చవితికి ముందే జరగటం ఖాయమని తెలుస్తోంది.

# నేపాల్ వరదల్లో 760 దాటిన మృతుల సంఖ్య

- 2,500 మందికిపైగా గల్లంతు.. కొనసాగుతున్న గాలింపు చర్యలు
- గుర్తు తెలియని మృతదేహాలు అక్కడే ఖననం
- డీఎన్ఏ నమూనాలు సేకరించి 1.5 మీటర్ల లోతులో ఖననం
- భవిష్యత్ గుర్తింపుకోసం సమాధుల వద్ద సైన్‌బోర్డులు
- మృతదేహాల భద్రపరిచేందుకు ఇళ్లనే కూలింగ్ సెంటర్లుగా మార్పు
- పెరుగుతున్న నదుల నీటిమట్టంతో సహాయక చర్యలకు ఆటంకం
- భారీ ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతదేహాల కోసం కొనసాగుతున్న అన్వేషణ



నేపాల్ వరదల్లో మరణించిన వారి సంఖ్య 760 దాటింది. గల్లంతైన వారి సంఖ్య 2,500 వరకు ఉంది. ఇంకా అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అక్కడి వరదల్లో మరణించిన వారికి సంబంధించి గుర్తు తెలియని మృతదేహాల్ని అక్కడే ఖననం చేస్తున్నారు. మృతదేహాల్ని భద్రపరిచే విషయంలో కూడా నేపాల్ ఇబ్బందులు ఎదుర్కుంటోంది. మృతదేహాల్ని భద్రపరిచే పరిస్థితులు కూడా అక్కడ లేవు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని మృతదేహాల్ని కూడా అక్కడే ఖననం చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. మృతదేహాల్ని ప్లాస్టిక్ ఎయిర్‌టైట్ బ్యాగుల్లో, 1.5 మీటర్ల లోతులో పాతిపెడుతున్నారు. ఇలా పాతిపెట్టే ముందు వారికి సంబంధించిన డీఎన్ఏ శాంపిల్స్, ఇతర ఆధారాలు సేకరిస్తున్నారు. ఒక్కో మృతదేహానికి మధ్య 40 సెంటీమీటర్ల దూరం ఉండేలా చూస్తున్నారు. భవిష్యత్తులో వారికి సంబంధించిన వారిని గుర్తించేందుకు వీలుగా ఈ పని చేస్తున్నామని నేపాల్ ప్రధాని బాలెన్ షా వెల్లడించారు. మృతదేహాల్ని ఖననం చేసిన ప్రదేశంలో పైన సిమెంట్‌తో ఒక ప్లాట్‌ఫాం, సైన్ బోర్డు వంటివి కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. కొన్ని చోట్ల మృతదేహాలు పాడవ్వకుండా ఇండ్లనే కూలింగ్ సెంటర్లుగా మార్చారు. మృతదేహాల్ని అక్కడే దాచేస్తున్నారు. మరోవైపు సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. అక్కడి నదుల్లో నీటి మట్టం ఇంకా పెరుగుతోంది. భారీగా నీటి ప్రవాహం ఉండటంతో అనేక మృతదేహాలు నీళ్లలో చాలా దూరం కొట్టుకుపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇంకా వర్షం, వరదల కారణంగా సహాయక చర్యలు సరిగ్గా సాగడం లేదు.

# ముస్లిం దేశాలు ఏకతాటిపైకి రావాలి

-అసలైన శత్రువుకు వ్యతిరేకంగా ఏకమవుదాం
-ముస్లిం దేశాలకు ఖమేనీ పిలుపు
-విభేదాలు శత్రువులకు లాభమన్న ఖమేనీ
-ప్రవక్త జయంతి సందర్భంగా ఐక్యతా సందేశం
-ఇస్లాం శక్తి సంఘీభావంలోనే ఉందని వ్యాఖ్య
-గల్ఫ్ దేశాల ఐక్యతపై ఖమేనీ దృష్టి
-అసలైన శత్రువుపై పోరుకు పిలుపు



టెహ్రాన్

అసలైన శత్రువుకు వ్యతిరేకంగా ఏకమవుదామని ముస్లిం దేశాలకు ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ పిలుపునిచ్చారు. ముహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ఈ మేరకు తన టెలిగ్రామ్ ఖాతాలో లిఖితపూర్వక సందేశాన్ని విడుదల చేశారు. తెలిసి, తెలియక ముస్లింల మధ్య విభేదాలు సృష్టించేవారు ఇస్లాం శత్రువులకు సహాయం చేస్తారని తెలిపారు. గల్ఫ్ ప్రజలు, ప్రభుత్వాలు ఇస్లాం ఐక్యంగా ఉంటే గుర్తింపు లేని పోకిరీలు ఆస్తులను ఆశించే ధైర్యం చేస్తారా అని గల్ఫ్ అరబ్ పాలకులను ఉద్దేశించి ఖమేనీ అన్నారు.

# సెప్టెంబరు 5న ఢిల్లీకి సీజేపీ మార్చ్

**మూడు డిమాండ్లు ఇంకా పెండింగ్‌లోనే**
**విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి**
**ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరించుకోవాలని డిమాండ్**



న్యూఢిల్లీ:

సీజేపీ పోరుబాట పట్టింది. తాము ప్రభుత్వం ముందు ఉంచిన నాలుగు డిమాండ్లలో మూడు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని కాక్రోచ్ జనతా పార్టీ శనివారం ఒక పోస్టులో తెలిపింది. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వడం, ఎఫ్ఐఆర్‌ను ఉపసంహరించుకోవడం, విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని హామీ ఇవ్వాలని సీజేపీ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్ల సాధనకు సెప్టెంబర్ 5న ఢిల్లీలో మార్చ్ నిర్వహించనున్నామని, ఈ నిరసనలో పాల్గొనాలని సీజేపీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. నీట్ పేపర్ లీక్, పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలను నిరసిస్తూ సీజేపీ జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టింది.

# కాంగ్రెస్ పాలనలో అప్పుల ఊబిలోకి తెలంగాణ

మొదటి తరువాయి



ఆదివారం ఆయన వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. ముందుగా ఆయన వికారాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ లో ఆధునికీకరణ పనులను పరిశీలించారు. అనంతరం తాండూరు పట్టణంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో వికారాబాద్ జిల్లా నూతన బీజేపీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అభివృద్ధి పనుల్లో 30 శాతం వరకు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కేంద్ర పథకాలను సైతం రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు తమ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు.

దేశంలో బీజేపీకి 18 కోట్ల మంది సభ్యత్వం ఉందని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ ఎదిగిందని తెలిపారు. తెలంగాణలో బీజేపీకి అవకాశం ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తాండూరు గడ్డపై కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

వికారాబాద్ రైల్వే స్టేషన్ కు రూ. 27 కోట్లు

అంతకుముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ముందుగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అధికారులను అడిగి పనుల పురోగతిని తెలుసుకుని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... వికారాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ.27 కోట్లతో ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఏకకాలంలో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది చివరి నాటికి వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం రెండు ఎస్కలేటర్లు, రెండు లిఫ్టులు, క్యాంటీన్, దివ్యాంగులకు ఆధునిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు చక్రాల వాహనాల పార్కింగ్‌ను 50కి, ద్విచక్ర వాహనాల పార్కింగ్‌ను 150కి పెంచినట్లు వివరించారు.

కవచ్‌తో రైలు ప్రమాదాలకు చెక్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో రైల్వే రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని, కవచ్ టెక్నాలజీ ద్వారా రైలు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు బడ్జెట్ ట్రైన్ వస్తే రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు. బుల్లెట్ ట్రైన్ సేవలు అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. వికారాబాద్ రైల్వే స్టేషన్‌కు సంబంధించిన అండర్ బ్రిడ్జి సమస్యల పరిష్కారానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి కేంద్ర రైల్వే మంత్రితో చర్చిస్తామని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే జాతీయ రహదారి పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు.

పది ఎకరాల్లో ఒక ఎకరం ప్రకృతి సాగు

అనంతరం తాండూరు మండలం చెంగోల్‌రెడ్డి గ్రామం సమీపంలోని ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. సందీపని గురుకులంలో నిర్వహించిన పలు భవనాలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. పది ఎకరాల్లో కనీసం ఒక ఎకరం ప్రకృతి వ్యవసాయానికి కేటాయించాలని పిలుపునిచ్చారు. దిగుబడి కోసం రసాయన ఎరువుల వినియోగం వల్ల భూసారం క్షీణిస్తోందని, రసాయనాలతో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. రసాయన ఎరువుల వినియోగం వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు, కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెంచడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించవచ్చని అన్నారు.

# మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత గౌరవం

**ద్వైపాక్షిక బంధాల బలోపేతానికి గుర్తింపు**
**ఇరు దేశాల స్నేహానికి పురస్కారం అంకితం**
**తాష్కెంట్‌లో అధ్యక్షుడు షవ్‌కట్ చేతుల మీదుగా ప్రదానం**
**వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణపై చర్చలు**
**రక్షణ, ఇంధన రంగాల్లో సహకారానికి ప్రాధాన్యం**



తాష్కెంట్

ప్రధాని మోదీకి ఆదివారం ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్‌కట్ మిర్జియోయెవ్ తమ దేశ అత్యున్నత పురస్కారం ఆర్డర్ ఆఫ్ 'ఓలియ్ దరజలీ డస్ట్‌లిక్'ను తాష్కెంట్‌లో ప్రదానం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. ఇరు దేశాల స్థిరమైన స్నేహానికి, దగ్గరి సంబంధాలకు ఈ పురస్కారాన్ని మోదీ అంకితం చేశారు. ప్రతినిధుల స్థాయిలో జరిగిన చర్చల్లో మోదీ, షవ్‌కట్ పాల్గొని ఆర్థికం, వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ అనుసంధానం, రక్షణ, ఎనర్జీ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడంపై దృష్టి సారించాలని నిర్ణయించారు.

# హిమాలయాల్లో 'మంచు' ముప్పు

**భారత్‌లోనూ హైరిస్క్ సరస్సులు.. బద్దలైతే జలప్రళయమే!**
**హిమాలయాల్లో 7,500 హిమానీనద సరస్సులు**
**భారత్‌లో 195 సరస్సులు అత్యంత ప్రమాదకరంగా గుర్తింపు**
**సిక్కింలోనే 25 హైరిస్క్ సరస్సులు.. గంగా పరివాహక ప్రాంతంలో 4,700 సరస్సులు**




న్యూఢిల్లీ

: నేపాల్ లో ఇటీవల సంభవించిన హిమానీనద విపత్తు భారత్ కు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. హిమాలయ పర్వతాల్లోని మంచు సరస్సులు బద్దలైతే ఎంతటి విధ్వంసం సంభవిస్తుందో నేపాల్ ఘటన స్పష్టం చేస్తోంది. అదే సమయంలో భారత్లో కూడా వందల సంఖ్యలో ప్రమాదకర హిమానీనద సరస్సులు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. దీంతో వాటిపై నిరంతర నిఘా, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఎంతవరకు సిద్ధంగా ఉన్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వే ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలో దాదాపు 7,500 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వీటిలో సుమారు 10 శాతం అంటే దాదాపు 750 సరస్సులు సిక్కింలోనే ఉన్నట్లు అంచనా. వీటిలో 25 సరస్సులను అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించారు. హిమాలయ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడం, మంచు కరుగుదల, వర్షపాతంలో మార్పులు వంటి పరిణామాలు ఆ సరస్సులపై ప్రభావం చూపుతున్నాయి.

దిగువ ప్రాంతాల్లో విధ్వంసం!

హిమానీనదాల నుంచి కరిగిన మంచు, నీరు చేరి ఏర్పడే సరస్సులు కాలక్రమంగా భారీగా విస్తరించే అవకాశం ఉంటుంది. సరస్సులను చుట్టుముట్టిన మంచు, రాళ్ల గోడలు బలహీనపడితే ఒక్కసారిగా నీరు బయటకు రావచ్చు. దీనినే గ్లేషియల్ లేక్ ఔట్ బర్స్ట్ ఫ్లడ్ (జీఐఓఎఫ్ ) అంటారు. ఇలాంటి వరదలకు భారీ నీటితోపాటు మట్టి, రాళ్లు, మంచు కూడా కలవడంతో దిగువ ప్రాంతాల్లో విధ్వంసం మరింత పెరుగుతుంది. అయితే భారత్ లో హిమానీనద సరస్సుల ముప్పు సిక్కింకే పరిమితం కాదు. గంగా నదీ పరివాహక ప్రాంతంలోనూ సుమారు 4700 సరస్సులు ఉన్నట్టు అంచనాలు వెలువడుతున్నాయి. ఆ నదీ పరివాహక ప్రాంతం 2.5 లక్షల చదరపు కిలోమీటర్లకుపైగా విస్తరించి ఉంది. వీటిలో ఏదైనా అత్యంత ప్రమాదకర సరస్సు ఒక్కసారిగా బద్దలైతే దిగువ ప్రాంతాల్లోని గ్రామాలు, పట్టణాలు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర కీలక మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో లోయలు ఇరుకుగా ఉండటంతో వరద ప్రవాహం మరింత వేగంగా కిందకి దూసుకెళ్లే ప్రమాదం ఉంటుంది.

# దేశంలో ముస్లింలు ఉండొద్దనే వారు హిందువే కాదు



- జీవనశైలి వేరైనా.. అందర్నీ కలిపేది ఏకత్వమే
-విశ్వాసాన్ని నిలబెట్టే మూలసూత్రం ధర్మం
- సత్యాన్వేషణ ద్వారా మోక్షం మానవజన్మ లక్ష్యం
- కర్మభూమి పట్ల విధేయతను కలిగి ఉండాలి
-యూనివర్స్ వన్ నెస్ సెలబ్రేషన్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సందేశం

న్యూయార్క్:

భారతదేశంలో ముస్లింలకు స్థానం లేదని భావించే హిందువు నిజమైన హిందువు కాదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ అన్నారు. హిందుత్వం అనేది అందరినీ కలుపుకొని వెళ్లే జీవన విధానమని, వైవిధ్యాన్ని గౌరవించడం, పరస్పర సహజీవనాన్ని ప్రోత్సహించడం దాని మూల స్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు. భారతదేశం అనేక మతాలు, భాషలు, సంస్కృతులు, సంప్రదాయాల సమాహారమని చెప్పారు. ఈ వైవిధ్యమే దేశ బలమని, ఏ మతానికి చెందిన వారైనా సమాన గౌరవం, సమాన హక్కులతో జీవించే అవకాశాన్ని భారతీయ సంస్కృతి కల్పిస్తుందని వివరించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన 'వన్ వరల్డ్ వన్ హ్యూమానిటీ' కార్యక్రమంలో భగవత్ మాట్లాడుతూ, ప్రయాణికులలో ఎక్కువ మంది ముస్లింలేనని భగవత్ తెలిపారు. ప్రమాద స్థలానికి ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు చేరుకుని సహాయక చర్యలలో పాలుపంచుకున్నారని ఆయన గుర్తుచేసుకున్నారు. హిందుత్వాన్ని సంకుచిత దృక్పథంతో చూడడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు. అందరినీ అంగీకరించడం, పరస్పర గౌరవం, సహనం, సమరసత వంటి విలువలే హిందూ ఆలోచనా విధానానికి పునాదులని పేర్కొన్నారు. ఇతర మతాలను వ్యతిరేకించడం లేదా వారిని దేశానికి దూరంగా ఉంచాలని కోరుకోవడం భారతీయ నాగరికత స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. సమాజంలో విభజన కంటే ఐక్యతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని భగవత్ తెలిపారు. మతం, భాష, ప్రాంతం ఆధారంగా ప్రజల మధ్య విద్వేషాలు పెరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం కోసం అన్ని వర్గాల ప్రజలు పరస్పర విశ్వాసంతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతదేశం బలం దాని బహుళత్వంలోనే ఉందని, రాజ్యాంగం కూడా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవప్రదమైన జీవనానికి హామీ ఇస్తుందని మోహన్ భగవత్ గుర్తు చేశారు. పరస్పర విశ్వాసం, సహకారం, సామాజిక సామరస్యం బలోపేతం అయినప్పుడే దేశం మరింత ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా ప్రజా ప్రభుత్వం

మొదటి తరువాయి


లచ్చగూడెంలో రూ. 29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, రూ. 1.75 కోట్లతో లచ్చగూడెం -- నేరడ మేజర్ రహదారి వరకు చింతకాని -- వందనం ఆంజనేయస్వామి ఆలయం నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ. 7 కోట్లతో లచ్చగూడెం -- అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. చింతకాని గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ. 44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ. 85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ. 5.25 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో రూ. 63 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, రూ. 1 కోటితో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, రాయన్నపేట ఎస్సీ కాలనీలో రూ. 19 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. నారాయణపురంలో రూ. 80.84 లక్షలతో నిర్మించిన 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పిఎసిఎస్ గోదాము, మోటమర్రిలో రూ. 24.50 లక్షలతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పిఎసిఎస్ గోదాము డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అదేవిధంగా కలకోట - రాపల్లి -- గొస్పవీడు -- మసకలమడుగు -- లక్ష్మీపురం రహదారిని రూ. 57 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 20/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు, బ్రాహ్మణపల్లి -- గొస్పవీడు మీదుగా రావెల వరకు ఉన్న పిడబ్ల్యూడీ రహదారిని రూ. 26 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 8/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు శంకుస్థాపనలు చేశారు. రాపల్లిలో రూ. 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నేటి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అనేకకార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుల ద్వారా సబ్సిడీబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంచామని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఒక్కొక్క ఇంటికి రూ. 5 లక్షల చొప్పున ఇప్పటి వరకు 7 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువత కోసం తొలి ఏడాదిలో 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## పాకిస్తాన్‌లో 200 ఏళ్లనాటి చారిత్రక గురుద్వారా కూల్చివేత..



**న్యూఢిల్లీ, ఆగస్టు 30(జర్నలిస్ట్ డైరీ) :**
నిత్యం మతసామరస్యం, మైనారిటీల సంక్షేమం గురించి ఇండియాకు నీతులు చెప్పే పాకిస్తాన్.. ఆ దేశంలో మాత్రం అది పాటించడం లేదు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఉంటుంది. ఈ విషయం ఇప్పుడు మరోసారి రుజువైంది. పాకిస్తాన్‌లో ఉన్న 200 ఏళ్లనాటి చారిత్రక గురుద్వారాను అక్కడి ప్రభుత్వం కూల్చివేసింది. దీనిపై అక్కడి సిక్కు సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.పాకిస్తాన్‌లోని క్వెట్టా పట్టణంలో 200 ఏళ్లనాటి చారిత్రక గురుద్వారా ఉంది. దీని పేరు గురుద్వారా శ్రీ గురు సింగ్ సభ. ఒకప్పుడు ఈ ప్రాంతంలో సిక్కులు ఎక్కువగా ఉండేవారు. వాళ్లంతా ఇక్కడే చేరి ప్రార్థనలు చేసేవాళ్లు. సిక్కుల ఆధ్యాత్మిక సంస్కృతికి, చారిత్రక నేపథ్యానికి ఇది వారసత్వ సంపదగా నిలిచింది. అలాంటి, పవిత్ర గురుద్వారాను తాజాగా అక్కడి ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చేసింది. అది కూడా ఒక షాపింగ్ మాల్ నిర్మాణం కోసం ఈ గురుద్వారాను కూల్చేశారు. అయితే, ఈ గురుద్వారాను ఒక ప్రైవేటు బిల్డింగ్‌కు అమ్మేశారని అక్కడి ఒక సిక్కు నేత చెప్పాడు. కానీ, ఈ విషయంలో అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. అయితే, ఇలా గురుద్వారా కూల్చేయడంపై అక్కడి సిక్కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే మొదటి ఘటన కాదంటున్నారు. ఇది ఒక బిల్డింగును కూల్చడం కాదని, తమ మతపరమైన సంప్రదాయాలు, జ్ఞాపకాల్ని చెరిపేయడమే అని వారు విమర్శిస్తున్నారు. ఈ కూల్చివేతను నిరసిస్తూ అక్కడి సిక్కులు బలూచిస్తాన్ హైకోర్టును ఆశ్రయించారు. కానీ, ఈ కూల్చివేతను అడ్డుకునేందుకు కోర్టు నిరాకరించింది. గతంలో ఈ ప్రాంతంలో 12 చారిత్రక గురుద్వారాలు ఉండేవి. ఇప్పుడు రెండు మాత్రమే ఉన్నాయి.


## రష్యా చమురుశుద్ధి కర్మాగారంపై డ్రోన్‌లతో విరుచుకుపడ్డ ఉక్రెయిన్..!



**న్యూఢిల్లీ, ఆగస్టు 30(జర్నలిస్ట్ డైరీ) :**
రష్యా లోని పలు ప్రాంతాలపై ఉక్రెయిన్ డ్రోన్‌ల తో విరుచుకుపడింది. కిరిషి ప్రాంతంలోని ఒక చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి చేయడంతో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గతంలో ఇదే కర్మాగారాన్ని కీవ్ తీవ్రంగా దెబ్బతీయడంతో మాస్కో తిరిగి పునరుద్ధరించింది. మరికొద్ది రోజుల్లో కర్మాగారంలో పనులు తిరిగి ప్రారంభం అవ్వాల్సి ఉండగా ఈ దాడి జరగడం గమనార్హం. రోజుకు నాలుగు లక్షల బ్యారెళ్ల సామర్థ్యంగల ఈ ప్లాంట్ డీజిల్, గ్యాసోలిన్, ఫ్యూయల్ ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తుంది.ఉక్రెయిన్ ప్రయోగించిన దాదాపు 494 డ్రోన్లను విజయవంతంగా కూల్చేసినట్లు రష్యా వెల్లడించింది. ఈ నెలలో 20కి పైగా రిఫైనరీలపై ఉక్రెయిన్ దాడులు చేసినట్లు పేర్కొన్నది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌కు సరఫరాను కొనసాగించడానికి.. డీజిల్ ఎగుమతులపై నిషేధాన్ని పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దాడులకు ప్రతిస్పందనగా ఉక్రెయిన్ ఇంధన కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించింది. వరుస దాడులు కొనసాగుతుండడంతో రష్యాలో గ్యాసోలిన్ కొరత ఏర్పడింది. మరోవైపు శనివారం తెల్లవారుజామున కీవ్‌పై మాస్కో దాడి చేయడంతో పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన గిడ్డంగిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 38 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోవడంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. పేలుడు పరికరాలను గుర్తించి, నిర్వీర్యం చేయడానికి పైరోటెక్నిక్ బృందాలు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.

## 18,600 అడుగుల ఎత్తులో డేరింగ్ ఆపరేషన్

**రోగిని కాపాడిన ఆర్మీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 30 (జర్నలిస్ట్ డైరీ) :**
లద్దాఖ్‌లోని నన్ కున్ పర్వత శ్రేణి సమీపంలో భారత సైనికులు చేపట్టిన అత్యంత సాహసోపేతమైన 'హై-ఆల్టిట్యూడ్' రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. సుమారు 18,600 అడుగుల ఎత్తులో నిటారుగా ఉన్న కొండవాలు నుంచి ఓ రోగిని సైనిక సిబ్బంది సురక్షితంగా తరలించారు. అత్యంత క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ఫొటోలను, వీడియోను భారత సైన్యానికి చెందిన ఫైర్ అండ్ ఫ్యూరీ కోర్ సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. ఈ రెస్క్యూ మిషన్‌కు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆ ప్రాంతంలో గాలులు తీవ్రంగా వీయడంతోపాటు, సముద్రమట్టానికి చాలా ఎత్తులో ఉండటం వల్ల గాలి సాంద్రత తక్కువ. దీంతో హెలికాప్టర్ ఇంజిన్ పనితీరు, రోటర్ లిఫ్ట్, బరువును మోసే సామర్థ్యం తగ్గే పరిస్థితి ఏర్పడింది. రోగి ఉన్న ప్రదేశంలో హెలికాప్టర్‌ను పూర్తిగా ల్యాండ్ చేయడానికి సరైన స్థలం లేదు. ఈ పరిస్థితిని ముందుగానే అంచనావేసి, హెలికాప్టర్ బరువును తగ్గించే చర్యలు చేపట్టింది. రోగి వద్దకు చేరుకున్న తర్వాత పూర్తిస్థాయిలో ల్యాండింగ్ అవసరం లేకుండానే గ్రౌండ్ టీమ్ రోగిని హెలికాప్టర్‌లోకి తరలించింది. తాజా రెస్క్యూ ఆపరేషన్ భారత సైనికుల అసాధారణ నైపుణ్యం, ధైర్యసాహసాలను మరోసారి ప్రపంచానికి చాటింది


# సీన్ రివర్స్..రష్యాకు పెట్రోల్ ఎగుమతి చేస్తున్న భారత్..!




**న్యూఢిల్లీ, ఆగస్టు 30(జర్నలిస్ట్ డైరీ) :**
అంతర్జాతీయ ఇంధన మార్కెట్ లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సీన్ రివర్స్ అయ్యింది. సాధారణంగా ముడి చమురు కోసం రష్యా పై ఆధారపడే భారత్.. ఇప్పుడు అదే రష్యాకు పెట్రోల్ ఎగుమతి చేసే కీలక దేశంగా అవతరించింది. ఉక్రెయిన్ (ఖనెతీఘఅఅవ) డ్రోన్ దాడుల తో రష్యాలోని చమురుశుద్ధి కర్మాగారాలు తీవ్రంగా దెబ్బతినడమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పవచ్చు.చమురుశుద్ధి కర్మాగారాలు దెబ్బతినడంతో ఏర్పడిన తీవ్ర ఇంధన కొరతను అధిగమించేందుకు భారత్ నుంచి రష్యా పెట్రోల్‌ను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఎనర్జీ అనలిటిక్స్ సంస్థ వోర్టెక్సా నివేదిక ప్రకారం.. గత రెండు నెలల్లో (జూలై-ఆగస్టు) రష్యా రిఫైనరీలపై సుమారు 32 సార్లు డ్రోన్ దాడులు జరిగాయి. దీనివల్ల దేశీయంగా పెట్రోల్ ఉత్పత్తి ఏకంగా 70 % పడిపోయింది. ఫలితంగా రష్యాలోని పెట్రోల్ బంకుల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రష్యా ప్రభుత్వం తన దేశం నుంచి పెట్రోల్, డీజిల్ ఎగుమతులను నిషేధించింది. ఈ నేపథ్యంలో భారత్ గత రెండు నెలల్లో దాదాపు 10 లక్షల బ్యారెళ్ల పెట్రోల్‌ను రష్యాకు సరఫరా చేసింది. భారత్‌తోపాటు తుర్కియే, మొరాకో కూడా రష్యాకు ఇంధనాన్ని అందిస్తున్నాయి. గుజరాత్‌లోని వడినార్‌లో ఉన్న నయారా ఎనర్జీ రిఫైనరీ నుంచే ఈ ఎగుమతుల్లో ఎక్కువ భాగం జరిగినట్లు వాణిజ్య వర్గాలు తెలిపాయి. ఈ రిఫైనరీలో రష్యా ప్రభుత్వ రంగ సంస్థ రాస్‌నెఫ్ట్‌కు వాటా ఉండటం గమనార్హం. మరోవైపు ప్రపంచంలో మూడో అతిపెద్ద రిఫైనరీగా ఉన్న భారత్ తన సామర్థ్యాన్ని 272 ఎంఎంటీపీఏ నుంచి 300 ఎంఎంటీపీఏకు పెంచుకోవడం ద్వారా గ్లోబల్ రిఫైనింగ్ హబ్‌గా తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంటోందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేర్కొన్నారు.జుఇవఘేఅజవ దీతీఘఅఎఫ్త అదే సమయంలో ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి మూసివేత వంటి పరిణామాల నేపథ్యంలో భారత్ తన ముడి చమురు దిగుమతులను కూడా విస్తృతం చేసుకుంది. ఒకప్పుడు 27 దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకున్న భారత్.. ఇప్పుడు 41 దేశాల నుంచి కొనుగోలు చేస్తోంది. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా నిలిచిపోవడంతో రష్యా నుంచి భారత్ ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. అయితే కెప్లర్ డేటా ప్రకారం ఆగస్టులో దిగుమతులు కాస్త తగ్గి 2.1 మిలియన్ బ్యారెళ్లకు చేరాయి. అయినప్పటికీ దేశ మొత్తం దిగుమతుల్లో 40 % వాటాతో భారత్‌కు అతిపెద్ద ముడి చమురు సరఫరాదారుగా రష్యానే కొనసాగుతోంది.

# సీజేపీకి రాజకీయ లక్ష్యాలు ఉండొచ్చు..

**రాజకీయాలకు అతీతంగా ఉంటేనే మేలు**
**సోనమ్ వాంగ్‌చుక్**



**న్యూఢిల్లీ, ఆగస్టు 30(జర్నలిస్ట్ డైరీ) :**
కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి బహుశా రాజకీయ లక్ష్యాలు ఉండి ఉండవచ్చని ఉద్యమకారుడు, పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. తాజాగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా సీజేపీతోపాటు, గత నెలలో తాను చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష సహా అనేక అంశాలపై మాట్లాడారు. అయితే, సీజేపీ రాజకీయాలకు అతీతంగా ఉంటేనే బాగుంటుందని సలహా ఇచ్చారు. "సీజేపీకి, దాని ఫౌండర్ అభిజీత్ దీప్కేకు రాజకీయ లక్ష్యాలు ఉన్నట్లు అనిపిస్తోంది. అయితే, ఈ విషయాన్ని వారేమీ నాకు చెప్పలేదు. ఇది నా అంచనా మాత్రమే.రాజకీయ లక్ష్యాలు ఉండటంలో తప్పులేదు. సీజేపీ రాజకీయంగా మారితే యువతకు అనేక అవకాశాలు వస్తాయనేది నిజం. కానీ, ఇలాంటి ఉద్యమాన్ని రాజకీయాలకు అతీతంగా, తటస్థంగా ఉంచితేనే మంచిది. ప్రజలు సీజేపీని నిష్పక్షపాతంగా నడిచే యువత, విద్యార్థుల ఉద్యమ శక్తిగా చూస్తున్నారు. తటస్థంగా ఉంటూ, ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే సంస్థ అని భావిస్తున్నారు. ఇలా ఉంచితేనే అనేక లక్ష్యాలు సాధించవచ్చు. రాజకీయ శక్తిగాకంటే ఉద్యమ శక్తిగా ఉంచడమే మంచిది. అయితే, సమాజం నుంచి ఏమీ ఆశించకపోవడానికి సీజేపీ నేతలేమీ సన్యాసులు కాదు. నేను విశ్లేషించినంత వరకు వాళ్లు రాజకీయ శక్తిగా మారుతారు" అని వ్యాఖ్యానించారు. అభిజీత్ దీప్కే గతంలో ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉన్న విషయంపై తనకు అవగాహన లేదన్నారు. ఇక, తాను ఆమరణ దీక్ష చేస్తున్న సమయంలో దీక్ష విరమింపజేసే అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సంప్రదించామని, కానీ, ఈ విషయంలో ఆయన నుంచి సరైన స్పందన రాలేదన్నారు. ఈ విషయం పార్లమెంట్‌కు చేరాలని తాము భావించామన్నారు. రాహుల్ గాంధీ తమ దీక్షాస్థలికి వచ్చుంటే, అప్పుడు విషయానికి చాలా ప్రాధాన్యం దక్కేదని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. కానీ, దీక్ష చేస్తున్నప్పుడు, ముగిసిన తర్వాత ఆయన తనను సంప్రదించలేదని వెల్లడించారు.

# కాబోయే ప్రధాని విజయ్ అంటూ జోరుగా ప్రచారం..


**-అధికార కూటిమిలో కలకలం..!**



**న్యూఢిల్లీ, ఆగస్టు 30(జర్నలిస్ట్ డైరీ) :**
తమిళనాడు లో అధికారంలో ఉన్న 'తమిళగ వెట్రి కళగం ', దాని మిత్రపక్షం కాంగ్రెస్ మధ్య రాజకీయ విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ని దేశానికి కాబోయే ప్రధానిగా కీర్తిస్తూ కొందరు టీవీకే నేతలు , మద్దతుదారులు చేస్తున్న ప్రచారం కూటమిలో తీవ్ర కలకలం రేపుతున్నది. ఈ పరిణామంపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.విజయ్‌ని ప్రధానిగా ప్రొజెక్ట్ చేస్తూ సాగుతున్న ఈ ప్రచారం వెనుక పార్టీ నాయకత్వాన్ని ఆకట్టుకోవాలనుకునే కొందరు టీవీకే నేతల ప్రయత్నం ఉన్నప్పటికీ.. ఇది కూటమి జాతీయ రాజకీయ వైఖరిపై గందరగోళం సృష్టిస్తుందని కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తొలుత అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు విజయ్‌పై ప్రశంసలకే పరిమితమయ్యారు. కానీ ఇప్పుడు బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, ఉత్తర భారతదేశంలో ప్రచార వీడియోల రూపంలోకి విస్తరించింది. ఇది బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల ఓ టెలివిజన్ ఛానల్ నిర్వహించిన సర్వే ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. ప్రధాని అభ్యర్థిగా ఎవరికి మద్దతిస్తారని అడిగిన ప్రశ్నకు.. రాహుల్ గాంధీ తర్వాత 9 శాతం మద్దతుతో విజయ్ మూడో స్థానంలో నిలిచారు. టీవీకే-కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే విజయ్‌ని ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేయడంపై కాంగ్రెస్ నేతలు అసహనంగా ఉన్నారు. మంత్రులు అభిమానుల్లా వ్యవహరిస్తున్నారని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ ఇటీవల చేసిన విమర్శలు ఈ అసంతృప్తిని స్పష్టం చేస్తున్నాయి. గతంలో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా సమర్థించిన డీఎంకేతో పొత్తును వదులుకుని కాంగ్రెస్ పార్టీ టీవీకేతో చేతులు కలుపడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారాయి. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి మాట్లాడుతూ.. విజయ్ ప్రచారం ఒక ఎన్నికల వ్యూహమేనని, అయితే నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడంలో రాహుల్ గాంధీకి ఎవరూ సాటిరారని స్పష్టంచేశారు. ఈ వివాదంపై శనివారం మధురైలో రాష్ట్ర మంత్రి నిర్మల్ కుమార్ స్పందిస్తూ.. విజయ్ పట్ల దేశవ్యాప్తంగా ప్రజలకు ఆకాంక్షలు ఉన్నాయని, రాజకీయ పరిస్థితులను బట్టి సీఎం విజయ్ సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.ప్రభుత్వ విధానాలు అర్థంచేసుకోవడం వాస్తవానికి జాతీయ స్థాయిలో రాహుల్‌గాంధీని ముందుంచి, దక్షిణాదిలో విజయ్ ప్రజాదరణను ఉపయోగించుకోవాలన్నది కాంగ్రెస్ పార్టీ వ్యూహం. కానీ తాజా పరిణామాలతో ఆ వ్యూహం దెబ్బతిని, కూటమి భవిష్యత్తు, నాయకత్వ ప్రాధాన్యతలపై నీలినీడలు కమ్మాయి.

# మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలి..

**యువతకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 30(జర్నలిస్ట్ డైరీ) :**
క్షణికమైన ఆనందాన్నిచ్చే మత్తు పదార్థాలు ఉజ్వల భవిత ను దెబ్బతీసి వ్యక్తిగత జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలని యువతకు పిలుపునిచ్చారు. ఎలాంటి మత్తు పదార్థాలకైనా బానిసలు కాకుండా దూరంగా ఉండేలా మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అవగాహన కల్పించాలని కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్‌లకు సూచించారు.ఇవాళ మన్ కీ బాత్ 137వ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఈ మేరకు యువతకు దిశానిర్దేశం చేశారు. 'మాదకద్రవ్య రహిత భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశం యావత్తూ కలిసి రావాలని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తులైన వారిని సమాజం అక్కున చేర్చుకుని గౌరవించాలన్నారు. సమాజ మద్దతు, యోగ, ధ్యానం, దృఢచిత్తం, ఆత్మవిశ్వాసం ద్వారా మత్తు పదార్థాలకు దూరం కావచ్చన్నారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో యువత పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని పేర్కొన్నారు. వీధి వ్యాపారుల కోసం తీసుకువచ్చిన 'పీఎం స్వనిధి యోజన' లక్షలాది మంది మహిళలకు ఉపయోగపడుతోందని మోదీ పేర్కొన్నారు. దీని ద్వారా దాదాపు 46 శాతం మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటూ.. ఆదాయాన్ని పెంచుకుంటున్న అంశాన్ని గుర్తుచేశారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# కోటి రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 8 అదనపు తరగతి గదుల భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన గాంధీ.

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 30 (జర్నలిస్ట్ డైరీ) :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజగూడ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ వారి సీఎస్ఆర్ నిధులతో కోటి రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 8 అదనపు తరగతి గదుల భవనం నిర్మాణం పనులకు త్రిజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు , విద్యార్థులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పియేసి చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ వారి సిఎస్ఆర్ నిధులతో రూ.ఒక కోటి రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 8 అదనపు తరగతి గదుల భవనం నిర్మాణం పనులకు ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని తెలియచేశారు. ఈ రోజు పాఠశాల కు పండుగ రోజు అని , విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని వారి బంగారు భవిష్యత్తుకు పునాది లాంటిది ప్రాథమిక విద్య అని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియచేశారు. అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో, కొత్త సొగసుల తో భవనం ను నిర్మించడం జరుగుతుంది అని, అదనపు తరగతి గదుల తో పాటు టాయిలెట్ బ్లాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని, పాఠశాల భవనం నిర్మాణం



పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని, త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ఈ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత పిల్లలకు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునే విధంగా నిర్మించడం జరుగుతుంది అని, క్లాస్ రూమ్ లను అన్ని ప్రశాంతమైన వాతావరణం కల్పించడం జరుగుతుంది అని తెలియాచేసారు.

సీఎస్ఆర్ ప్రతినిధులు దేవుడితో సమానం అని, ఒక యజ్ఞం లాగా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని, ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు అని, సామాజిక బాధ్యత గా ప్రతి ఒక్కరూ సేవ చేయాలని, పిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజంకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, విద్యార్థులు ఒక మంచి లక్ష్యం ఏర్పరచుకొని, మంచి క్రమ శిక్షణ, ఏకాగ్రతతో, సడలని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి ఎంతగానో కృషి చేస్తున్నారు అని, మియాపూర్ 10 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియన్ పాఠశాలకు ఇటీవలే శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, త్వరలోనే పనులు ప్రారంభించుకోవడం జరుగుతుంది అని, మరియు కొండాపూర్ మరియు చందానగర్ లో కోర్ అర్బన్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో , సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని, ప్రవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామని తెలియచేశారు, తన వంతు సహాయ సహకారాలు అందిస్తాన ని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ చైర్మన్ వివేక్ సచిన్ మెతుకు, వైస్ చైర్మన్ కృష్ణ అగర్వాల్, సెక్రటరీ వికాస్ పామునుగుల్ల, ట్రెజరర్ ఆయుష్ అగర్వాల్, స్మితా మెంబెర్స్ సానిత్ గాంధీ, రమణ్ , విక్రమ్ సూర్య తేజ, మన్మిత్ , నమన్ ,అంకిత్, గౌరవ్, కునాల్ , గిరీష్, రమేష్ కుమార్ మరియు హెడ్ మాస్టర్ సరిత నాయకులు గణేష్ ముదిరాజు, మంత్రిప్రగడ సత్యనారాయణ, సురేష్, వెంకటేష్, వేణు గోపాల్ రెడ్డి, రవి, శ్రీనివాస్, పింటు, మల్లేష్ , జగదీష్ ,సల్లవుద్దీన్, రాజు, నాగేష్, అనిల్ , కిరణ్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆద్యంతం పారదర్శకత.. లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం..

**-హైదరాబాద్ మహానగరంలో నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తూ, వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ టవర్స్..**
**-అర్హతే ప్రామాణికంగా, కుల,మత,రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా లక్కీడ్రా ద్వార లబ్ధిదారుల ఎంపిక, నిరంతర ప్రక్రియ పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 30 (జర్నలిస్ట్ డైరీ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కోసం గచ్చిబౌలి లోని నిర్మిత కేంద్రంలో జరిగిన లక్కీడ్రా కార్యక్రమంలో హౌసింగ్ ఏవో నాయక్, ఆర్డీవో శ్రీధర్, హౌసింగ్ బోర్డు సెక్రటరీ విమల, హౌసింగ్ బోర్డ్ ఈఈ వాణి గారు ఏఈవో వాసు, తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తో కలిసి లక్కీ డ్రా టోకెన్లు తీసి, లబ్ధిదారుల పేర్లు ప్రకటించి, ఎంపికైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియచేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.... మన శేరిలింగంపల్లి నియోజకవర్గంకు ఇందిరమ్మ టవర్స్ లో 480 ప్లాట్లకు గాను లాటరీ ద్వారా డ్రా తీసి ఎంపిక చేసినట్లు , ఎంపికైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి , నా తరుపున , లబ్ధిదారుల తరుపున, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం అని తెలియచేశారు.

లక్కీ డ్రా ద్వార 480 ప్లాట్ల కేటాయింపు లో నిర్దేశించిన రిజర్వేషన్ విధానం ఎస్సీ -14% -



67 ప్లాట్లు, ఎస్టీ - 5% -24 ప్లాట్లు, బీసీ - 16%. -77 ప్లాట్లు, జనరల్ -50% -240 ప్లాట్లు, ప్రభుత్వ/ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు -10% -48 ప్లాట్లు, దివ్యాంగులు -5% - 24 ప్లాట్లు

లక్కీడ్రా పూర్తయిన తర్వాత లబ్ధిదారుల తుది ఎంపిక జరుగుతుంది, అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. ఆ తర్వాత కేవలం 3--4 రోజుల్లోనే టవర్స్ నిర్మాణ పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం.

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో ఉన్నప్పుడు ఎంపికైనా లబ్ధిదారులు ఎప్పుడైనా వెళ్లి చూసుకోవచ్చు.. నాణ్యతపై లబ్ధిదారులకు పూర్తి హక్కు ఉంది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 13న కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేయగా…15 రోజుల రికార్డు సమయంలోనే 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి టెండర్లు పిలవడం, మరోవైపు లబ్ధిదారుల ఎంపిక కోసం లక్కీడ్రా నిర్వహించడం అనేది పేదలకు అందించే ఇండ్ల విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం.

ఎకరం వందల కోట్లు విలువ చేసే ప్రాంతాల్లోనూ పేద కుటుంబాలు గౌరవంగా జీవించాలి..ప్రభుత్వానికి పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా సొంత ఇంటిని అందించడం ముఖ్యం అని తెలియచేశారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం హైదరాబాద్ గృహ నిర్మాణ రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

హైదరాబాద్ మహానగరంలో ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల కలను సాకారం చేసే దిశగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేస్తోంది అని తెలియచేశారు. ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు అందించే ఇళ్లు సౌకర్యవంతంగా, ఆధునిక ప్రమాణాలతో నిర్మించనున్నాం.

ప్రతిపాదిత ఇంటిలో ఒక బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌తో కలిపి సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటుంది అని తెలియచేశారు.

ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న ఈ ఇళ్లలో లబ్ధిదారుడి పేరుతో అన్‌డివైడెడ్ షేర్ కింద సుమారు 20 నుంచి 25 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది.


హైదరాబాద్ నగరం నడిబొడ్డున పేదవాడి ఇంటికి పునాది వేయడం అంటే కేవలం ఒక భవనం నిర్మించడం కాదు.. ఒక కుటుంబానికి భద్రత, ఒక తరానికి భరోసా, పేదవాడికి గౌరవంతో కూడిన జీవితం అందించడమే.

హైదరాబాద్‌లో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో నగరంలోనే సొంత ఇల్లు కావాలనే పేదల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది అని అన్నారు. లక్కీ డ్రా లో ఎంపికైన అభ్యర్థులు మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉంది అని, మా స్వంతింటి కళ నెరవేరింది అని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ,గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఉద్యోగులు నాయకులు గణేష్ ముదిరాజు,మంత్రిప్రగడ సత్యనారాయణ,రవి, జగదీష్, సల్లవుద్దీన్, పింటు శ్రీనివాస్, అనిల్ మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు డిజిటల్ సేవలందించాలనే ఆలోచన అభినందనీయం

## శ్రీ వినాయక ఆన్లైన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 30 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్ నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో వినయ్ ఏర్పాటు చేసిన శ్రీ వినాయక ఆన్లైన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని



రకాల ఆన్లైన్ సేవలు ఒకే చోట లభించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ,సెంటర్ నిర్వాహకులకు వ్యాపారంలో మంచి విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు చెట్ల పావని నర్సింలు,కానుగు అనంతయ్య,ఈశ్వర్ రాజు,మాజీ సింగల్ విండో డైరెక్ట్ ముత్యాల నరసింహులు గౌడ్,యువ నాయకులు కంసాన్పల్లి బాలరాజ్,దినేష్ సాగర్,శివ చారి, అన్వారీ రాజు, అఖిబ్, రమేష్, తుప్పుడు క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓనమ్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్







**పటాన్‌చెరు ఆగస్టు 30 జర్నలిస్ట్ డైరీ**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం శ్రీ కన్వెన్షన్‌లో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 21వ ఓనమ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కేరళ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో పృథ్వీరాజ్ పాల్గొని, నిర్వాహకులు, అసోసియేషన్ సభ్యులు, కేరళ సోదర సోదరీమణులకు ఓనమ్ శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఓనమ్ పండుగ ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. మహాబలి చక్రవర్తి స్ఫూర్తితో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా కేరళ సోదర సోదరీమణులకు హృదయపూర్వక ఓనమ్ శుభాకాంక్షలు తెలిపారు.

ఓనమ్ పండుగ స్ఫూర్తితో ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం, సంపద నిండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# అభిమాని వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నోముల భగత్ కుమార్



**నిడమనూరు, ఆగస్టు 30 జర్నలిస్ట్ డైరీ**
నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన మునగ శ్రీరాములు, పద్మ దంపతుల కుమారుడు, నోముల భగత్ కుమార్ అభిమాని ఆనంద్ యాదవ్ వివాహ వేడుకకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ హాజరయ్యారు. తుమ్మడంకోట మైసమ్మ దేవాలయం సమీపంలోని అమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న నోముల భగత్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామ ప్రముఖులు, అభిమానులు నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాల్వాయి వెంకటేశం, క్రాంతి, ముప్పారం శివాలయం మాజీ చైర్మన్ దరీబ్ లింగప్ప, అన్నెబోయిన కొండల్, మేరెడ్డి శ్రీను, చిత్ర శేఖర్, మునగ సైదులు, మునగ యాదయ్య, మచ్చ సైదులు, చల్ల రామయ్య, మేకల అనిల్, కంచి సాయి, రూపని రాములు, మేకల వెంకటేశం, ముదిగొండ్ల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు,ఆగస్టు 30 జర్నలిస్ట్ డైరీ**
ఆమనగల్లు పట్టణంలో ఆదివారం గౌడ కుల బంధువుల ఆధ్వర్యంలో ఘనంగా కాటమయ్య బోనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ చుక్క అల్లాజీ గౌడ్, యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, అవ్వారి శివలింగం, మేడిగడ్డ ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్, ఎంగలి ప్రసాద్, ఓగ్గు మహేష్, గౌడ సంఘం నాయకులు చుక్క నిరంజన్ గౌడ్, సైదులు గౌడ్,గజ్జె నిరంజన్ గౌడ్,బాలు గౌడ్, మల్లేష్ గౌడ్,రవి గౌడ్, బాలకృష్ణ గౌడ్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నీట్ ప్రవేశ పరీక్ష



**రామగిరి, ఆగస్టు30, జర్నలిస్ట్ డైరీ**
పోలీసు భారీ బందోబస్తు మధ్య నీట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది.మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం పరీక్షను పోలీసుల పహారాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించన అనంతరమే పరీక్షా కేంద్రంలోకి చంపించారు.పరీక్షకు 100 మంది అభ్యర్థులకు గాను 98 మంది హజరుకాగా ఇద్దరు గైర్హాజరైనట్టు ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ తెలిపారు.పరీక్షా కేంద్రానికి విద్యార్థులు ఎవరూ ఆలస్యంగా రాలేదని, తిరిగి వెళ్లలేదని ప్రిన్సిపాల్ చెప్పారు. పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్,ఎన్ని ఏసిపి నాగేందర్,మంథని సీఐ బుద్దె స్వామి, రామగిరి తహసిల్దార్ సుమన్,ఇరువురు పరిశీలకులు,ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్ష సజావుగా సాగింది.

## మంత్రి శ్రీధర్ బాబుకు సన్మానం



**మంథని, ఆగస్టు 30 జర్నలిస్ట్ డైరీ**
రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఆదివారం నిర్వహించిన మేకల మార్కెట్ వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మేకల మార్కెట్ యూనియన్ నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించారు.మేకల మార్కెట్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు హాజరు కాగా యూనియన్ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. మేకల మార్కెట్ అభివృద్ధి, వ్యాపారుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మేకల మార్కెట్ యూనియన్ నాయకులు ఒర్రె సదయ్య యాదవ్, బనుక అంజి, అలువాల తిరుపతి, బత్తిని ఐలయ్య, ఒర్రె సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు..

## వేలలా గట్టు మల్లన్న స్వామి ఆలయానికి భక్తుల సందడి



**జైపూర్,ఆగస్టు 30 జర్నలిస్ట్ డైరీ**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలలా గ్రామంలో గట్టుపై బండ సోరికలో వెలిసిన గట్టు మల్లన్నకు శ్రావణమాసంలో గట్టు మల్లన్న స్వామి ఆలయానికి భక్తుల సందడితో శివ సతుల పూన- కాలతో,ఒగు -డోలు సప్పులతో కల కలలాడింది. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని జైపూర్ మండలం వేలాల గట్టు మల్లన్న స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. గట్టు మల్లన్న స్వామి భక్తుల కొంగుబంగారంగా కొలువై ఉండటంతో శ్రావణమాసంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు బోనాలు, పట్నాలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటూ భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోతున్నారు.శ్రావణమాసం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల సందడితో పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. వేలాల గట్టు మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ, గ్రామ సెక్రెటరీ రాకేష్,వేలాల గ్రామ పంచాయతీ సర్పంచ్ దేగ స్వప్న నగేష్ లు తెలిపారు.

## ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అండగా ఉంటాం

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-వెలిజర్లలో ఘనంగా పోచమ్మ గుడి పునఃప్రారంభ వేడుకలు**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 30 (జర్నలిస్ట్ డైరీ) :**
ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో పోచమ్మ గుడి పునఃప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వెలిజర్ల గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని అన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.పోచమ్మ గుడి పునఃప్రారంభ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చల్ల శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, యువ నేత కేకే కృష్ణ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, సర్పంచ్ చందు నాయక్, బాలు నాయక్, శ్రీను నాయక్, ఈశ్వర్ నాయక్, రవి నాయక్, పోచమ్మ గుడి పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ కావాలి నర్సింహులు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.
అలాగే సుధాకర్ రెడ్డి, జాంగారి జంగయ్య, కావాలి జగన్, దొడ్డి శ్రీనివాస్, జాంగారి రవి, దాస్య నాయక్, కటికేల తిరుపతి యాదవ్, ఆనిమి గణేష్ గౌడ్, దొడ్డి రవీందర్, దొడ్డి రాందాస్, అనిమి బాలరాజు గౌడ్, కావాలి లక్ష్మయ్య, కావాలి కెవిఎం, కావాలి బాల నర్సింహులు, ఎర్రోల్ల జంగయ్య, తుప్పరి రమేష్, తుప్పరి కుమార్, కావాలి యాదయ్య, జాంగారి రామయ్య, అనిమి అఖిల్ గౌడ్, వట్టెల మహేష్ యాదవ్, జాంగారి యాదయ్య, జాంగారి సోమయ్య, తుప్పరి శేఖరయ్య, రఘుపతి యాదవ్, తుప్పరి వెంకటయ్య, తుప్పరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పవన్ కుమార్, రవి నాయక్, రమేష్, వెంకటయ్య, కావాలి లక్ష్మయ్య, లావణ్య దేవేందర్, దొడ్డి లక్ష్మి రవీందర్, ప్రవలిక మహేష్, చందర్ నాయక్, వడ్ల అనిత ఆచారి, తుప్పారి వనజ కుమార్‌తో పాటు గ్రామ యువకులు, గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ సమస్యకు పరిష్కారం చూపిస్తాం.. ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరిగేలా చూస్తాం...

**డోయెన్ కౌంటీ సమస్యలపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ..**

**పటాన్‌చెరు, ఆగస్టు 30 జర్నలిస్ట్ డైరీ**
డోయెన్ కౌంటీ ప్లాట్ల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇస్నాపూర్--రుద్రారం పరిధిలోని డోయెన్ కౌంటీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ప్లాట్ల యజమానులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 25 ఏళ్ల క్రితం నిబంధనల ప్రకారం ఏర్పడిన డీటీసీపీ లేఅవుట్‌లోని ప్లాట్లను ఇటీవల 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు క్రయవిక్రయాలు జరిగిన ప్లాట్లకు గ్రామపంచాయతీ అనుమతులు కూడా ఉన్నప్పటికీ ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.




**స్వల్ప వర్షానికే వరద ముంపు**
కాలనీకి సంబంధించిన మౌలిక వసతుల సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంచర్‌కు ఆనుకుని ఉన్న కుంట కట్టను తొలగించడంతో స్వల్ప వర్షానికే భారీగా వరద నీరు కాలనీలోకి చేరుతోందని తెలిపారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న తమకు వరద ముంపు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

**22ఏ నుంచి విముక్తి కల్పిస్తాం...**
ప్లాట్ల యజమానుల సమస్యలపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. 25 ఏళ్ల క్రితం నిబంధనల ప్రకారం ఏర్పడిన డీటీసీపీ లేఅవుట్ ప్లాట్లను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల ఇబ్బందులు పడుతున్న బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, సంబంధిత సర్వే నంబర్లను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేలా చొరవ తీసుకుంటామని తెలిపారు. తద్వారా ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రారం మాజీ సర్పంచ్ సుదీర్ రెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్, కౌన్సిలర్లు పాండు, లత వెంకటేష్, రాజు, అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్, సెక్రటరీ ప్రశాంత్ కుమార్, ట్రెజరర్ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, డైరెక్టర్లు నరసింహారెడ్డి, పులిరామిరెడ్డి, గజ్జల రామిరెడ్డి, రంగయ్య, సాయి సురేష్‌తో పాటు సొసైటీ సభ్యులు, ప్లాట్ల యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కనకదుర్గ కాలనీ పార్కును మోడల్ పార్కుగా తీర్చిదిద్దుతాం : ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ఉమ్మడి వరంగల్ ,ఆగస్టు 30 జర్నలిస్ట్ డైరీ**
వరంగల్ నగరంలోనికనకదుర్గ కాలనీలోని జి డబ్ల్యూ ఎం సి పార్కు, కమ్యూనిటీ సెంటర్‌ను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం సందర్శించారు. పార్కులోని వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, లైటింగ్, పచ్చదనం, మొక్కల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పార్కుకు వచ్చిన వాకర్స్, స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలు, వారి అవసరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిమాట్లాడుతూ కనకదుర్గ కాలనీ పార్కును ఆధునిక సౌకర్యాలతో మోడల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సి డబ్ల్యూ ఎం సి అధికారులకు సూచించారు. వర్షాకాలంలో వాకింగ్ ట్రాక్‌పై నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణగా పిల్లలు ఆడుకునేందుకు పార్కులో ప్రత్యేక ఆటస్థలాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. చిన్నారుల వయసుకు అనుగుణంగా వివిధ ఆట పరికరాలను ఏర్పాటు చేసి, సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. కుటుంబాలతో కలిసి పార్కుకు వచ్చేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని రూపొందించాలని పేర్కొన్నారు.అలాగే వరంగల్ చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా పార్కు గోడలపై కాకతీయ కళా వైభవం, చారిత్రక కట్టడాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆకర్షణీయమైన చిత్రాలు వేయించాలని సూచించారు. పార్కు అందాన్ని పెంచడంతో పాటు నగర చరిత్రను ప్రజలకు పరిచయం చేసేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.వృద్ధులు, మహిళలు, యువతకు ఉపయోగపడేలా మెడిటేషన్ కోసం ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ పరికరాలను మెరుగుపరచాలని తెలిపారు. సాయంత్రం వేళల్లో పార్కుకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా లైటింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, పార్కు భద్రత కోసం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుపైనా దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు.పార్కు అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని, అవసరమైతే తమవంతు సహకారం అందిస్తామని ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కనకదుర్గ కాలనీ ప్రజలకు మరింత మెరుగైన పచ్చదనం, ఆరోగ్యం, వినోద సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పార్కును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత, జి డబ్ల్యూ ఎం సి అడిషనల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు, రిటైర్ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# విజయవంతంగా "వెలుగొండ్గ" 'ప్రాజెక్టు ట్రయల్' రన్ ..

-కొల్లం వాగు వద్ద గేట్లు ఎత్తి సొరంగంలోకి కృష్ణా జలాల విడుదల

-హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్న కృష్ణా జలాలు...

-నేడు ప్రాజెక్టును జాతికి అంకితం చేయనున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

-మార్కాపురం జిల్లాతో పాటు ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల కరవు ప్రాంతాలకు తీరనున్న నీటి కష్టాలు









**దోర్నాల, మార్కాపురం, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :** మార్కాపురం జిల్లాతో పాటు ప్రకాశం జిల్లాతో సహా పలు జిల్లాల దశాబ్దాల సాగు, తాగునీటి కలను సాకారం చేసే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించి అధికారులు ఆదివారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. నేడు మార్కాపురం జిల్లాలో (సోమవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టంతో కరవు సీమలో ఆనందం వెల్లివిరుస్తోంది.ఆదివారం ఉదయం అధికారులు కొల్లం వాగు వద్ద ప్రాజెక్టు గేట్లను ఎత్తి సొరంగ మార్గంలోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గేట్ల పనితీరు, సొరంగంలో నీటి ప్రవాహ వేగాన్ని, నీటి తరలింపు ప్రక్రియను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. సొరంగంలో పరుగులు తీసిన కృష్ణా జలాలు గంటవానిపల్లి క్రాస్ హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్నాయి. ముందు జాగ్రత్త చర్యగా రెగ్యులేటర్ వద్ద సైరన్ మోగించి సమీప ప్రజలను అప్రమత్తం చేశారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.శ్రీశైలం జలాశయం ముందు భాగం నుంచి సుమారు 43.5 టీఎంసీల కృష్ణా వరద జలాలను నల్లమల సాగర్‌లో నిల్వ చేయడమే... లక్ష్యం..శ్రీశైలం జలాశయం ముందు భాగం నుంచి సుమారు 43.5 టీఎంసీల కృష్ణా వరద జలాలను తరలించి, నల్లమల సాగర్‌లో నిల్వ చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. దీని ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరువు పీడిత, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించనున్నారు. ముఖ్యంగా మార్కాపురం వంటి పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల నీటి కష్టాలకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు

## ఇది రోడ్డా లేక పశువుల పాకన



**నారాయణఖేడ్,ఆగస్ట్ 30 జర్నలిస్ట్ డైరీ** ఖేడ్ మున్సిపాలిటీలోని రాజీవ్ గాంధీ చౌక్ వద్ద రోడ్డుపై గుంపులుగా నిద్రిస్తున్న పశువులను చూస్తే ఇది రోడ లేక పశువులపాకన అనే అనుమానం కలుగుతుంది ఎవరికైనా.ఇది ఒక్క రాజీవ్ చౌక్ సమస్యే కాదు పట్టణంలోని ప్రధాన రహదారులలో రోజు ఇదే తంతు కనబడుతుంది.రహదారులపై ఆవులు,గేదెలు,మేకలు,తెల్లవారుజామున మరియు రాత్రి సమయంలో కుక్కలు రోడ్లపైనే సంచరించడం,నిద్రించడం,మల మూత్ర విసర్జనలు చేయడం జరుగుతుంది.రోడ్లు విశాలంగా ఉన్న దుకాణాల యజమానులు తమ వ్యాపార సముదాయం ముందు,రోడ్డుపై సామాగ్రీ,ఇతర వ్యాపారాలు ఏర్పాటు చేసి రోడ్డును ఆక్రమించడం వల్ల రోడ్లన్ని ఇరుకుగా మారాయి దానికి తోడు పశువులు రోడ్లపైనే ఉండడం వల్ల వాహన దారులు,పాదాచారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.రోడ్లపై తిరుగుతున్న పశువులను తరలిశేచాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి పశువుల యజమానులకు గత నెల 23న హెచ్చరిస్తునట్లు పత్రికలలో ప్రకటన ఇచ్చారు.హెచ్చరిక జారీ చేసి 1నెల 7 రోజులు అవుతున్న ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉంది.కార్యాలయం ఉద్యోగులు ఎస్ఐఆర్ పనులలో బిజీగా ఉన్నారు అనుకున్న ఇతర సిబ్బందితో పశువులను తరలించవచ్చు.ఇప్పటికైనా పశువులను రోడ్లపై నుండి తరలించి రోడ్లపై తిరిగేవారి ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# వెలిగొండ సొరంగంలో కృష్ణా జలాల ప్రవాహం చరిత్రాత్మకం

-రాష్ట్ర మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్

-వెలిగొండ ప్రాజెక్టును నేడు జాతికి అంకితం చేయనున్న సీఎం చంద్రబాబు

-ఇవాళ తొలిసారిగా సొరంగంలోకి ప్రవహించిన కృష్ణా జలాలు

-ఇది చరిత్రాత్మక ఘట్టమన్న మంత్రి నారా లోకేశ్

-ఫేజ్-1తో లక్షలాది మందికి సాగు, తాగునీటి ప్రయోజనం




**జర్నలిస్ట్ డైరీ:, అమరావతి, ఏపీ బ్యూరో :** వెలిగొండ ప్రాజెక్టు సొరంగం గుండా తొలిసారిగా కృష్ణా జలాలు ప్రవహించడం చరిత్రాత్మకమని,మూడు దశాబ్దాల సుదీర్ఘ స్వప్నం ఎట్టకేలకు సాకారమైందని, రాష్ట్ర మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ పేర్కొన్నారు. కరవు పీడిత ప్రాంత ప్రజలు తరతరాలుగా ఎదురుచూస్తున్న క్షణం ఆవిష్కృతమైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన సంతోషాన్ని పంచుకుంటూ కీలక వివరాలు వెల్లడించారు.

**వెలిగొండ ప్రాజెక్టును నేడు జాతికి అంకితం చేయనున్న సీఎం చంద్రబాబు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఈ ప్రాజెక్టు ఫేజ్-1ను జాతికి అంకితం చేసి, 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌లోకి విడుదల చేస్తారని లోకేశ్ తెలిపారు. సరిగ్గా 30 ఏళ్ల క్రితం ఈ పరివర్తనాత్మక ప్రాజెక్టుకు చంద్రబాబే శంకుస్థాపన చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సొరంగం నుంచి తొలిసారిగా నీరు బయటకు వస్తుండటాన్ని చూడటం చాలా భావోద్వేగంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

**వెనుకబడిన ప్రాంతానికి ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న జీవనాడి**

"ఇది కేవలం ఒక ఇంజనీరింగ్ అద్భుతం మాత్రమే కాదు. మన రైతులకు, కుటుంబాలకు, మొత్తం వెనుకబడిన ప్రాంతానికి ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న జీవనాడి" అని లోకేశ్ పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1 ద్వారానే 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందని, దాదాపు 4 లక్షల మంది ప్రజలకు తాగునీటి కష్టాలు తీరనున్నాయని వివరించారు. 'వెలిగొండ జలసిరులు' నిజంగా ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడుగుతాయని ఆయన అభివర్ణించారు. దశాబ్దాల తరబడి కరవుతో అల్లాడిన ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసుల కళ్లలో ఈ ప్రాజెక్టు ఆనందం నింపుతుందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు

## సెంటనరీ కాలనీలోని మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**- యాదవ సంఘం ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కు ఘన సన్మానం**





**రామగిరి,ఆగస్టు 30, జర్నలిస్ట్ డైరీ** ఆదివారం రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటనరీ కాలనీలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటించారు.మార్కెట్ చౌరస్తాలోని శ్రీరామాంజనేయ మేకల మండీ వద్ద గల మైసమ్మ ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు.ఈ ఆలయం ఇటీవల పదవ వార్షికోత్సవం జరుపుకున్న సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అమ్మవారికి టెంకాయ కొట్టి పూజలు చేశారు.అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు.మంత్రి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిందం మహేష్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి,. పూజారి సముద్రాల శ్రీనివాస, మరియు మార్కెట్ సంఘం నాయకులు ఒర్రె సురేష్, ఓర్రె.సదయ్య, అల్వాల వెంకన్న,అల్వాల తిరుపతి, బనుక అంజి, బత్తిని ఐలయ్య, ఎండీ. గఫూర్, బత్తిని హరీష్, అలువాల సందీప్, బనుక మల్లేష్, కాంగ్రెస్ నాయకులు తీగల సమ్మయ్య, కండె పోచం, కొలిపాక సత్తయ్య, రామగుండం మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ తానపర్తి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సాంస్కృతిక విభాగం సభ్యులుగా డాక్టర్ చల్లగాలి వెంకట్ రాజు నియామకం



డాక్టర్ చల్లగాలి వెంకట్ రాజు

**జర్నలిస్ట్ డైరీ నాగోలు:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం సభ్యులుగా నాగోలుకు చెందిన ప్రముఖ పౌరాణిక పద్య నాటక రంగస్థల నటుడు, గాయకుడు డాక్టర్ చల్లగాలి వెంకట్ రాజు నియమిస్తూ బీజేపీ రాష్ట్ర ఆధ్యక్షులు ఎన్. రాంచందర్రావు ఆదేశాల మేరకు రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ నాగపురి రాజమౌళి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ చల్లగాలి వెంకటొాజు మాట్లాడుతూ ప్రతి ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల విజయానికై పాటలు పాడుతూ ప్రచారం చేశావని తెలిపారు. తెలుగులో, హిందీలో బీజేపీ గురించి ప్రచారం చేస్తూ పాటలు పాడుతూ ఎన్నో పాటల సీడీల రూపంలో రికార్డు చేసి విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. హనుమాన్ చాలీసాను 40 రాగాలతో పాడినట్లు ఆయన తెలిపారు. శ్రీరామునిగా, శ్రీ కృష్ణుడిగా, అర్జునునిగా ఎన్నో పౌరాణిక పాత్రాలు వేసినట్లు ఆయన తెలిపారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక విభాగం సభ్యునిగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్, రాంచందర్రావుకు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ రాజమౌళికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే జీహెచ్ఎంసీ, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికై కృషి చేస్తానని తెలిపారు.

## చంపాపేట్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బీసన్న నియామకం..



చంపాపేటలో డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బీసన్నకు నియామక పత్రం అందచేస్తున్న బత్తిన సుధాకర్ మాదిగ తదితరులు..

**జర్నలిస్ట్ డైరీ, చంపాపేట:** ఎమ్మార్పీఎస్ చంపాపేట్ డివిజన్ నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ ఇంచార్జి బత్తిన సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల నూతన కమిటిని ఎన్నకున్నారు. చంపాపేట్ డివిజన్ నూతన అధ్యక్షులుగా బీసన్నను ఎన్నుకున్నారు. అనంతరం బత్తిన సుధాకర్ ఆధ్వర్యంలో బీసన్నకు నియమకపత్రం అందజేశారు. ఈ సమావేశంలో చంపాపేట్ అంబేద్కర్ వాడ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, సురేష్, నర్సింగ్ రావు: నరసింహ, బైగల్లా రాము మాదిగ, చుబ్బ సీను మాదిగ, నాగరాజు మాదిగ, మల్లేష్ మాదిగ, బాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లల యూనిఫామ్ కుట్టే కేంద్రం పరిశీలన

**- మంచిర్యాల డి ఆర్ డి ఓ. కిషన్**



**జైపూర్, ఆగస్టు 30జర్నలిస్ట్ డైరీ** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని పలు స్కూల్ పిల్లల యూనిఫామ్ కుట్టే కేంద్రాలను సందర్శించడం జరిగినది. కుట్టిన విధానాన్ని మరియు రెండు కుట్లు వేయవలసిందిగా గమనించి సూచనలు జారీచేయడమైనది త్వరితగతిన పూర్తి చేసి ఐరన్ చేసి విద్యార్థిని, విద్యార్థులకు అందించవలసినది సూచించడం జరిగినది. మరియు అదే విధంగా మండలంలోని పలు వి ఓ బిల్డింగ్ల నిర్మాణ పనులు చూడడం జరిగినది. మరియు నిర్మాణం మొదలుపెట్టని సర్పంచ్లతో ఫోన్ ద్వారా మాట్లాడి న పూర్తి చేయవలసిందిగా కోరడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కిషన్,తో జైపూర్ ఏపీఎం సంతోష్, ఇందారం గ్రామ సర్పంచ్ ఫయాజ్, ఉపసర్పంచ్ శివ, వివో అధ్యక్షులు మరియు ఎమ్మెస్ కార్యదర్శి మరియు వివోఏలు హాజరు కావడం జరిగింది.

Journalist dairy
సోమవారం
31-08-2026
జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# బిజినెస్

## ఈ వారమూ ఐపీఓల సందడి

**మెయిన్‌బోర్డు, ఎస్ఎంఈ విభాగాల్లో ఏడు కంపెనీల ఇష్యూలు**




ప్రైమరీ మార్కెట్‌లో ఈ వారం కూడా ఐపీఓల సందడి కొనసాగనుంది. మెయిన్‌బోర్డు, ఎస్ఎంఈ విభాగాల్లో కలిపి మొత్తం ఏడు కంపెనీలు తమ పబ్లిక్ ఇష్యూలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. దీంతో కొత్తగా మార్కెట్‌లోకి వచ్చే షేర్లపై ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. మెయిన్‌బోర్డు విభాగంలో పర్పుల్ స్టైల్ ల్యాబ్స్ ఐపీఓ ఆగస్టు 31న ప్రారంభమై సెప్టెంబర్ 2న ముగియనుంది. అలాగే రేస్ ఆఫ్ బిలీఫ్, దీపా జువెలర్స్ ఇష్యూలు సెప్టెంబర్ 1న ప్రారంభం కానున్నాయి. ఈ కంపెనీల ఐపీఓలకు సంబంధించి ఇన్వెస్టర్లు ధర, ఇష్యూ పరిమాణం, లాట్ సైజు వంటి అంశాలను పరిశీలించి పెట్టుబడి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇక ఎస్ఎంఈ విభాగంలో అశుతోష్ ఫైబర్, శాంతి ఇనార్గానిక్స్, ఫైకెమ్ టెక్నాలజీస్, ఫార్మ్‌పీస్ కంపెనీలు ఐపీఓల ద్వారా నిధులు సమీకరించనున్నాయి. చిన్న, మధ్య తరహా సంస్థల షేర్లపై ఆసక్తి ఉన్న ఇన్వెస్టర్లకు ఈ ఇష్యూలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు ఇప్పటికే ఐపీఓలు పూర్తి చేసుకున్న అగ్‌మాంట్ ఎంటర్‌ప్రైజెస్ సహా మొత్తం ఎనిమిది కంపెనీలు ఈ వారం స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి. దీంతో ప్రైమరీ మార్కెట్‌తో పాటు సెకండరీ మార్కెట్‌లోనూ ఈ వారం సందడి నెలకొనే అవకాశం ఉంది.

## మళ్లీ పెరగనున్న బంగారం ధరలు?

**వచ్చే వారం స్వల్పంగా పెరిగే అవకాశం**



అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, డాలర్ మారకం విలువలో హెచ్చుతగ్గులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావంతో ఈ వారం బంగారం ధరల్లో ఒడిదుడుకులు కనిపించాయి. వారం ప్రారంభంలో స్థిరంగా కొనసాగిన పసిడి ధరలు.. వారాంతానికి వచ్చేసరికి స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు కొంత ఊరట లభించింది. అయితే వచ్చే వారం బంగారం ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం పరిస్థితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. అమెరికా వడ్డీ రేట్లపై కీలక నిర్ణయాలు వెలువడే సమయంలో అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి పెరిగితే.. పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గుచూపే అవకాశం ఉంది. దీంతో పసిడికి డిమాండ్ పెరిగి ధరలు స్వల్పంగా పైకి కదిలే అవకాశముందని నిపుణులు పేర్కొంటున్నారు. అదేవిధంగా డాలర్ విలువలో మార్పులు, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు కూడా బంగారం ధరలకు దిశానిర్దేశం చేయనున్నాయి. అయితే వచ్చే వారం నమోదయ్యే పెరుగుదల భారీగా ఉండకపోవచ్చని, స్వల్ప స్థాయిలోనే ధరలు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ఏథర్ నుంచి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్

**రూ.99,999కే 'కోణార్క్'.. 200 కి.మీ వరకు రేంజ్**



ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ మరో కొత్త స్కూటర్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. 'కమ్యూనిటీ డే 2026' కార్యక్రమంలో 'ఏథర్ కోణార్క్' పేరుతో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.99,999గా కంపెనీ నిర్ణయించింది. రోజువారీ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ స్కూటర్‌ను రూపొందించినట్లు ఏథర్ తెలిపింది.

ఏథర్ కోణార్క్ 100 నుంచి 200 కిలోమీటర్ల వరకు రేంజ్‌తో అందుబాటులోకి రానుంది. సంస్థ అభివృద్ధి చేసిన ఐదో తరం 'బెడ్‌రాక్' బ్యాటరీ ప్లాట్‌ఫామ్‌ను ఇందులో ఉపయోగించారు. ఈ బ్యాటరీ ప్లాట్‌ఫామ్‌పై ఏథర్ 10 ఏళ్ల వారంటీని అందిస్తోంది. దీంతో బ్యాటరీ పనితీరు, దీర్ఘకాలిక వినియోగంపై వినియోగదారులకు మరింత భరోసా కల్పించేందుకు కంపెనీ ప్రయత్నిస్తోంది.

**కొత్త ఛార్జింగ్ సొల్యూషన్**

అదే కార్యక్రమంలో అపార్ట్‌మెంట్లలో ఎలక్ట్రిక్ స్కూటర్లను సులభంగా ఛార్జ్ చేసుకునేందుకు 'ఏథర్ నోడ్' పేరుతో కొత్త ఛార్జింగ్ సొల్యూషన్‌ను కూడా సంస్థ పరిచయం చేసింది. అలాగే ఇప్పటికే వినియోగంలో ఉన్న పాత స్కూటర్ల బ్యాటరీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు 'ఏథర్ ట్రూ హెల్త్' రిపోర్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

తక్కువ ధరలో రోజువారీ ప్రయాణాలకు అనువైన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అందించడంతో పాటు ఛార్జింగ్, బ్యాటరీ ఆరోగ్యంపై వినియోగదారులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఏథర్ ఈ కొత్త ఉత్పత్తులను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

# స్పోర్ట్స్

## 15 ఏళ్లకే కెప్టెన్సీ.. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన వైభవ్..!

పదిహేనేళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ మరో ఘనత సాధించాడు. అత్యంత పిన్నవయస్కుడిగా పలు రికార్డులు నెలకొల్పిన వైభవ్.. ఈసారి కెప్టెన్సీ చేపట్టాడు. దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ లో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్‌గా ఎంపికైన ఈ కుర్రాడు.. సెమీఫైనల్లో సారథిగా వ్యవహరించాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ గాయపడడంతో.. డిప్యూటీ అయిన వైభవ్ ఈస్ట్ జోన్ పగ్గాలు అందుకున్నాడు. తద్వారా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అతి చిన్నవయస్కుడైన సారథిగా చరిత్ర సృష్టించాడీ డాషింగ్ ఓపెనర్. విధ్వంసక ఆటకు కేరాఫైన వైభవ్ పదిహేనేళ్లకే కెప్టెన్‌గా జట్టును నడిపించాడు. 2024లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన వైభవ్.. రెండేళ్లకే సారథిగా అవకాశం దక్కించుకున్నాడు. దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్‌గా ఉన్న అతడు.. ఆదివారం సౌత్ జోన్‌తో సెమీఫైనల్ మ్యాచ్‌లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ చేతికి గాయమవ్వడంతో అతడు మైదానం వీడగా.. వైభవ్ బాధ్యతలు తీసుకున్నాడు. తనకంటే రెండింతలు వయసులో పెద్దవారైనా మహమ్మద్ షమీ, అభిమన్యు ఈశ్వరన్, ముకేశ్ కుమార్‌లకు 15 ఏళ్ల వైభవ్ నాయకత్వం వహించడం విశేషం.





**రివ్యూ హిట్టే..**

మొదటిసారి దులీప్ ట్రోఫీ ఆడుతున్న వైభవ్ నాయకుడిగా తొలి మ్యాచ్‌లోనే బౌలింగ్, ఫీల్డింగ్ మార్పులతో ఆకట్టుకున్నాడు. ముకేష్ కుమార్ ఓవర్లో ఆర్యన్ జుయల్ ఆడిన బంతి..ఎడ్జ్ తీసుకోగా వికెట్ ఒడుపుగా అందుకున్నాడు. అయితే.. అంపైర్ నాటౌట్ ఇవ్వగా.. తటపటాయిస్తూనే రివ్యూ తీసుకొని విజయవంతమయ్యాడు వైభవ్. దాంతో, తొలి రోజే సెంట్రల్ జోన్ జట్టు 266 పరుగులకే ఆలౌటైంది. రింకూ సింగ్(60), అర్యన్ జుయల్(46)లు మాత్రమే పర్వాలేదనిపించారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో అభిజిత్(3-38), ముకేశ్ కుమార్(3-56)లు మూడేసి వికెట్లు తీయగా.. షమీ, ఖురేషిలు రెండేసి వికెట్లతో రాణించారు.ఐపీఎల్‌లో రికార్డు శతకాలతో జాతీయ జట్టులోకి వచ్చిన వైభవ్ జింబాబ్వే పర్యటనలో మెరిశాడు. ఇప్పుడు దేశవాళీలోనూ అదరగొడుతున్నాడీ కుర్ర సంచలనం. ప్రతిసారి తుఫాన్ ఇన్నింగ్స్‌లతో వార్తల్లో నిలిచే వైభవ్ ఈసారి బంతితో మ్యాజిక్ చేశాడు. ఎడమ చేతివాటం స్పిన్నరైన అతడు.. నార్త్ ఈస్ట్ జోన్‌పై నాలుగు బంతుల్లోనే రెండు వికెట్లతో ఔరా అనిపించాడు. బ్యాటుతో 8 పరుగులే చేసినా ఆ రెండు వికెట్లతో ఈస్ట్ జోన్ సెమీస్ చేరడంలో తనవంతు పాత్ర పోషించిన అతడు.. తాను బౌలింగ్ చేస్తాననే విషయం కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు తెలియదని చెప్పాడు. నార్త్ ఈస్ట్ జోన్ జట్టుపై నాలుగు బంతుల్లోనే 2 వికెట్లు తీసి ఆశ్చర్యపరిచాడు. తమ జట్టు సెమీస్ చేరడంలో కీలకమైన అతడు 'నేనూ వికెట్లు తీయగలను అని మా కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు తెలియదు' అని పేర్కొన్నాడీ యువ సంచలనం. ఈ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్ 210 పరుగులతో గెలుపొంది సెమీస్‌కు దూసుకెళ్లింది.

## థాయ్‌లాండ్‌పై షఫాలీ మెరుపులు..

**-ఆలౌట్ తప్పించుకున్న భారత్..!**




మహిళల ఆసియాకప్ తొలి పోరులో భారత జట్టు భారీ స్కోర్ చేసింది. పసికూన థాయ్‌లాండ్ బౌలర్లను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ(64) అర్ధ శతకంతో చెలరేగగా.. టీ20ల్లో అరంగేట్రం ప్రతీకా రావల్(22) మెరిసింది. అయితే.. థాయ్ బౌలర్లు మిడిలార్డర్‌ను దెబ్బతీశారు. దాంతో.. టీమిండియా ఆలౌట్ అంచున నిలిచింది. అయితే.. క్రాంతి గౌడ్(15 నాటౌట్), శ్రీ చరణి(6 నాటౌట్)లు చివరి దాకా నిలబడి పరువు కాపాడారు. ఫలితంగా ప్రత్యర్థికి 160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది హర్మన్‌ప్రీత్ సేన. దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియాకప్ తొలి పోరులో భారత జట్టును థాయ్‌లాండ్ బౌలర్లు భయపెట్టారు. టాస్ ఓడి టీమిండియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన థాయ్ కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టారు. ఓపెనర్లు స్మృతి మంధాన(19), షఫాలీ వర్మ(64)లు దూకుడుగా ఆడి శుభారంభమిచ్చారు. అయితే.. సువాన్‌చొనారతి మెరుపు త్రోకు మంధాన వెనుదిరిగింది. 34వ తొలి వికెట్ పడగా అరంగేట్రం ప్లేయర్ ప్రతికా రావల్(22) జతగా షఫాలీ చెలరేగింది. ప్రత్యర్థి బౌలర్లకు దడపుట్టిస్తూ 8 ఫోర్లు, 3 సిక్సర్లు బాదింది. ప్రతీక కూడా బ్యాట్ ఝులిపించగా స్కోర్ పరుగులు తీసింది. స్వల్ప వ్యవధిలోనే ఇద్దరిని ఔట్ చేసిన సులీపోర్న్ లవోమి(3-26) థాయ్‌కు బ్రేకిచ్చింది. అనంతరం మిడిలార్డర్ బ్యాటర్లు క్రీజులో నిలవకపోవడంతో భారత స్కోర్ వేగం తగ్గింది. ఆఖర్లో క్రాంతి గౌడ్(15 నాటౌట్), శ్రీ చరణి(6 నాటౌట్)లు పోరాడడంతో థాయ్ ముందు 160 పరగుల లక్ష్యాన్ని ఉంచింది టీమిండియా.

## టెస్టుల్లో నో బాల్స్‌పై గవాస్కర్ కీలక కామెంట్స్..

**వారికి ఫైన్ విధించాలని సూచన..!**

భారత్, శ్రీలంక మధ్య కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ మ్యాచులో ఈజీగా గెలిచేలా కనిపించిన టీమిండియా.. చివరిరోజు నాలుగు వికెట్లు తీయలేక మ్యాచును డ్రా చేసుకుంది. శ్రీలంక బ్యాటర్ సోనాల్ దినూష అద్భుత పోరాటంతో జట్టుకు ఓటమిని తప్పించాడు. అయితే ఈ మ్యాచ్ ద్వారా భారత బౌలర్ల నో బాల్ సమస్య మరోసారి తరపైకి వచ్చింది. స్పిన్నర్లు కూడా పదే పదే నో బాల్స్ వేయడం చర్చనీయాంశంగా మారింది. 2020లో టీవీ అంపైర్లు నో బాల్స్ కాలింగ్ ప్రారంభించినప్పటి నుంచి రవీంద్ర జడేజా ఒక్కడే ఏకంగా 89 నో బాల్స్ వేశాడు. ఈ విషయంపై మాట్లాడిన టీమిండియా స్పిన్ కోచ్ సాయిరాజ్ బహుతులే ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టెస్టుల్లో ఫ్రీ హిట్ రూల్ తీసుకొస్తే.. నో బాల్స్ శాతం తగ్గుతుందని వ్యాఖ్యానించాడు. అయితే ఈ ఆలోచనను భారత







దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రంగా ఖండించాడు. "టెస్ట్ క్రికెట్‌లో బ్యాటర్లకు పరుగులు చేయడం ఇప్పటికే చాలా సులువైంది. బౌండరీలను దగ్గరకు జరపడం, ఓవర్‌కు రెండు బౌన్సర్లు మాత్రమే అనుమతించడం వంటి నిబంధనలు ఉన్నాయి. ఇప్పుడు ఫ్రీ-హిట్ కూడా ఇస్తే బ్యాటర్లకు ఇంకా లబ్ధి చేకూరుతుంది. ఓవర్ స్టెప్పింగ్ విషయంలో బౌలర్లకు ఎలాంటి మినహాయింపులు ఉండకూడదు. ఆటగాళ్ల చేతుల్లో ఉండే అతికొద్ది విషయాలలో రన్-అప్ ఒకటి. ఈ రోజుల్లో రన్-అప్ కొలుచుకోవడానికి టేప్ అందుబాటులో ఉంది. అలాంటప్పుడు క్రీజు దాటి అడుగు వేయడానికి ఎలాంటి కారణాలు, సాకులు ఉండకూడదు. నో-బాల్స్ వల్ల మ్యాచ్ స్వరూపమే మారిపోతుంది. దీన్ని వెంటనే అరికట్టాలి" అని గవాస్కర్ పేర్కొన్నాడు. ఫ్రీ-హిట్‌కు బదులుగా ఆర్థికపరమైన జరిమానాలు విధించాలని గవాస్కర్ ప్రతిపాదించాడు. "ప్రతి నో-బాల్‌కూ బౌలర్‌పై జరిమానా విధించాలి. తప్పు రిపీట్ అయితే ఆ ఫైన్ మొత్తాన్ని రెట్టింపు చేయాలి. అంతేకాదు, బౌలింగ్ కోచ్‌కి కూడా బౌలర్ ఫైన్‌లో సగం మొత్తాన్ని జరిమానాగా విధించాలి. అలా సేకరించిన డబ్బును సిరీస్ ముగిశాక జట్టు డిన్నర్ కోసం ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల బౌలర్లలో క్రమశిక్షణ పెరుగుతుంది" అని సన్నీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.



రెడ్ మిర్చిలా మీనాక్షి చౌదరి.. మట్టికుండతో పూజాహెగ్డే


# 'ది ప్యారడైజ్' నుంచి మాస్ జాతర..

## -యూట్యూబ్‌లో నంబర్ 1గా దూసుకెళ్తున్న 'పేశనాగుల' సాంగ్!



న్యాచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఒదేల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా నుంచి విడుదలైన 'పేశనాగుల' పాట సోషల్ మీడియాలో మాస్ జాతర సృష్టిస్తోంది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ సాంగ్ యూట్యూబ్‌లో ఇండియా వ్యాప్తంగా నంబర్ 1 ట్రెండింగ్ స్థానానికి చేరి దూసుకెళ్తోంది. 'ది ప్యారడైజ్' సినిమాకు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. 'పేశనాగుల' పాటకు ఆయన అందించిన పవర్‌ఫుల్ మాస్ బీట్స్ సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ జానపద శైలికి మోడ్రన్ మ్యూజికల్ టచ్ జోడించి రూపొందించిన ఈ పాటకు మంచి స్పందన వస్తోంది.ప్రముఖ రచయిత కాసర్ల శ్యామ్ అందించిన పల్లెటూరి నేటివిటీతో కూడిన సాహిత్యం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక ప్రభా బంగారిగళ్ల, అద్దుల జంగిరెడ్డిలు తమ ప్రత్యేకమైన గాత్రంతో ఈ పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు. జానపద ఫీల్‌తో పాటు మాస్ ఎనర్జీ కలగలిపిన ఈ సాంగ్ ప్రస్తుతం అన్ని వర్గాల శ్రోతలను ఆకట్టుకుంటోంది. యూట్యూబ్‌లో విడుదలైన వెంటనే 'పేశనాగుల' పాటకు భారీ స్పందన లభించింది. శరవేగంగా వ్యూస్, లైక్స్, షేర్స్ పెరుగుతూ ఈ పాట ఇండియా వ్యాప్తంగా ట్రెండింగ్ జాబితాలో అగ్రస్థానానికి చేరింది. మ్యూజిక్ లవర్స్‌తో పాటు నాని అభిమానులు ఈ పాటను సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తున్నారు. ముఖ్యంగా పాటలోని పవర్‌ఫుల్ బీట్స్‌కు ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో భారీ స్థాయిలో వీడియోలు రూపొందిస్తున్నారు. దీంతో విడుదలైన కొద్ది సమయంలోనే ఈ సాంగ్ సోషల్ మీడియా ట్రెండ్‌గా మారిపోయింది. 'పేశనాగుల' పాటలో నాని కనిపించిన మాస్ అండ్ రస్టిక్ అవతార్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. న్యాచురల్ నటనతో ప్రేక్షకులను మెప్పించే నాని.. ఈసారి పూర్తి భిన్నమైన, రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతున్నారనే అంచనాలను ఈ పాట మరింత పెంచేసింది. నాని స్క్రీన్ ప్రెజెన్స్, రస్టిక్ మాస్ వైబ్, అనిరుధ్ పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ బీట్స్ కలిసి పాటకు ప్రధాన బలంగా నిలిచాయి. గతంలో ఎన్నడూ చూడని విధంగా నాని ఈ సినిమాలో కనిపించబోతున్నారనే చర్చ అభిమానుల్లో జరుగుతోంది. బ్లాక్‌బస్టర్ 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఒదేల కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో 'ది ప్యారడైజ్'పై మొదటి నుంచే భారీ హైప్ ఉంది. 'దసరా'లో నాని రస్టిక్ మాస్ అవతార్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేసిన శ్రీకాంత్ ఒదేల.. ఇప్పుడు 'ది ప్యారడైజ్'లో అంతకుమించి విభిన్నమైన ప్రపంచాన్ని ప్రేక్షకులకు చూపించబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఓటీటీలోకి 'కొరియన్ కనకరాజు'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వచ్చిన హారర్ కామెడీ చిత్రం 'కొరియన్ కనకరాజు'. థియేటర్లలో ప్రేక్షకులను కడుపుబ్బా నవించిన ఈ సినిమా, ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో సెప్టెంబర్ 4, 2026 నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు తెలుస్తుంది. తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రాబోతుంది. ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, సత్య కామెడీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యువి క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. థియేటర్లలో అలరించిన ఈ మూవీ ఓటీటీలో ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అనంతపురం జిల్లా పెనుగొండకు చెందిన కనకరాజు (వరుణ్ తేజ్) చెక్కభజన ప్రదర్శనలు చేస్తూ సరదాగా గడిపేస్తుంటాడు. కియా ఫ్యాక్టరీలో పనిచేసే చైత్ర (రితికా నాయక్)ను ప్రేమిస్తాడు. ఇదే సమయంలో కొరియా నుంచి వచ్చిన ఓ గ్యాంగ్‌స్టర్ ఆత్మ కనకరాజు శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఆ ఆత్మ ఎవరిది? దాని లక్ష్యం ఏమిటి? దాని నుంచి బయటపడేందుకు కనకరాజు ఎందుకు కొరియా వెళ్లాల్సి వచ్చింది? అనేదే మిగతా కథ.

## నాగార్జున 100వ సినిమాలో

# క్రేజీ బ్యూటీ ఐశ్వర్య రాజేష్



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 100వ చిత్రం 'కింగ్ 100'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమాలో ప్రముఖ నటి ఐశ్వర్య రాజేష్ కూడా భాగమవుతున్నట్లు అధికారికంగా కన్ఫర్మ్ కావడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. నాగార్జున 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ హైప్ నెలకొంది. దర్శకుడు ఆర్.ఏ. కార్తీక్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్ ఇటీవల విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. మాస్, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతుందనే సంకేతాలను ఈ గ్లింప్స్ ఇచ్చింది. దీంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై అక్కినేని అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.ఇక 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైన ఐశ్వర్య రాజేష్ 'కింగ్ 100'లో నటిస్తున్నారనే వార్త గత కొంతకాలంగా ప్రచారంలో ఉంది. అయితే చిత్రబృందం నుంచి ఇప్పటివరకు దీనిపై అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా ఐశ్వర్య రాజేష్ స్వయంగా 'కింగ్ 100' గ్లింప్స్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయడంతో ఆమె ఈ సినిమాలో భాగమన్న విషయం స్పష్టమైంది. దీంతో నాగార్జునతో ఐశ్వర్య రాజేష్ తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. అయితే ఈ సినిమాలో ఆమె పాత్ర ఏమిటి? నాగార్జునతో ఆమెకు ఎలాంటి సంబంధం ఉంటుంది? హీరోయిన్‌గా కనిపిస్తారా లేక కథలో కీలకమైన మరో పాత్ర పోషిస్తారా? అన్న విషయాలపై మాత్రం మేకర్స్ ఇప్పటివరకు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. ఆమె పాత్రను పూర్తిగా సీక్రెట్‌గా ఉంచుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఇప్పటికే టబు కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నాగార్జున--టబు కాంబినేషన్ గతంలో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ ఒకే సినిమాలో కనిపించనుండటంతో అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. సుస్మితా భట్ కూడా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. 'కింగ్ 100'కు సంగీతం అందిస్తున్నది రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్. నాగార్జున--డీఎస్పీ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన సంగీతం ప్రేక్షకులను ఆకట్టుకున్న నేపథ్యంలో, ఈ మైల్‌స్టోన్ మూవీకి ఆయన ఎలాంటి ఆల్బమ్ అందిస్తారన్న ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా టైటిల్ గ్లింప్స్‌కు వచ్చే స్పందనతో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌పై కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. 'కింగ్ 100' చిత్రాన్ని డిసెంబర్ 24, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## అల్లరి నరేష్ చిత్రానికి

# సెన్సార్ అడ్డంకులు..

### టాలీవుడ్‌లో కొత్త టెన్షన్!




టాలీవుడ్‌లో సెన్సార్ నిబంధనలు చిత్రసీమ వర్గాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. విడుదలకు ముందు వస్తున్న ఊహించని అభ్యంతరాలతో నిర్మాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక' సెన్సార్ అడ్డంకుల కారణంగా సెప్టెంబర్ 3న విడుదల కావడంపై సందిగ్ధత నెలకొంది. ఈ చిత్రంలోని రంభ, ఊర్వశి, మేనక పాత్రలు ధరించిన దుస్తులపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆ పాత్రలను గ్లామరస్‌గా కాకుండా సాంప్రదాయ చీరలలో చూపించాలని అధికారులు సూచించినట్లు తెలుస్తోంది. సమస్య పరిష్కారం కాకపోతే మేకర్స్ రివైజింగ్ కమిటీని ఆశ్రయించాల్సి వస్తుంది.టాలీవుడ్‌లో సెన్సార్ నిబంధనలు చిత్రసీమ వర్గాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. విడుదలకు ముందు వస్తున్న ఊహించని అభ్యంతరాలతో నిర్మాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక' సెన్సార్ అడ్డంకుల కారణంగా సెప్టెంబర్ 3న విడుదల కావడంపై సందిగ్ధత నెలకొంది. ఈ చిత్రంలోని రంభ, ఊర్వశి, మేనక పాత్రలు ధరించిన దుస్తులపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆ పాత్రలను గ్లామరస్‌గా కాకుండా సాంప్రదాయ చీరలలో చూపించాలని అధికారులు సూచించినట్లు తెలుస్తోంది. సమస్య పరిష్కారం కాకపోతే మేకర్స్ రివైజింగ్ కమిటీని ఆశ్రయించాల్సి వస్తుంది.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465